జిల్లా ప్రగతి
# మన ప్రగతి
ప్రతి అక్షరం ప్రగతి కోసం
...తెలుగు జాతీయ దిన పత్రిక
MANAPRAGATHI NEWS CHANNEL
RNI-TEL/2014/56375

**విలేకరులు కావలెను**
పాఠకుల ప్రజాధరణ పొందుతున్న మన ప్రగతి తెలుగు జాతీయ దినపత్రికలో పనిచేయుటకు
స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ, మండల విలేకరులు కావలెను.
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత
సంప్రదించండి :
మేదరబోయిన శ్రీనివాస్ (ఎడిటర్) M.A., B.Ed.
సెల్ : 8341423389, 6281163825

Published from hyderabad, circulated to hyderabad, nalgonda, khammam, Rangareddy, Waramgal, Amaravathi,kadapa,kurnool,

హైదరాబాద్ సంపుటి:11 సంచిక:304 శుక్రవారం 18 జూలై 2025 పేజీలు:12 వెల:5 సంపాదకులు: మేదరబోయిన శ్రీనివాస్

## కెసిఆర్ కుటుంబం
# కడుపునిండా విషమే

- ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా
- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- తుమ్మడిహట్టికోసం మహాసిఎంతో మాట్లాడుతా
- కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి
- తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు
- విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



మన ప్రగతి న్యూస్ **న్యూఢిల్లీ,**
కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై

మిగతా 2వ పేజిలో..



# భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర-రాష్ట్రాల పరస్పర సహకారం అవసరం..

ఢిల్లీ లో 'ఉర్జా మంథన్ 2025' లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు

2వ పేజిలో..

## అసత్య ఆరోపణలకు
# మూల్యం తప్పదు

- క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ ఘాటు హెచ్చరిక



మన ప్రగతి న్యూస్ హైదరాబాద్,
తనపై అసత్య ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డిపై కేసు వేస్తానని కెటిఆర్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేశారని కేటీఆర్ అన్నారు. దిల్లీలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. సీఎం క్షమాపణ చెప్పకపోతే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదైందా దానితో నాకు సంబంధమున్నట్లు- ఆధారాలున్నాయా దమ్ముంటే బయటపెట్టాలని సీఎంను సవాల్ చేస్తున్నానని అన్నారు. నేరుగా నా

మిగతా 2వ పేజిలో..



## అమ్మవారికుంటను సందర్శించిన అధికారులు

మన ప్రగతి కథనానికి స్పందన


మన ప్రగతి న్యూస్/శంకరపట్నం:


మన ప్రగతి
ప్రభుత్వ భూమిని అనువుగా మార్చిన ఓ రైతు

శంకరపట్నం మండలం ధర్మారం గ్రామ శివారులో సర్వేనెంబర్ 106లో 2.26 గుంటల ప్రభుత్వ భూమిని కన్నాపూర్ గ్రామానికి చెందిన చింతరెడ్డి కొండల్రెడ్డి చదును చేశారు. బుధవారం మనప్రగతి దినపత్రిక లో ప్రభుత్వ భూమిని అణువుగా మార్చిన రైతు కథనానికి అధికారులు స్పందించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు అమ్మవారికుంట ను సందర్శించి పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు ఆర్ఐ బాలకిషన్,ఎస్సారెస్పీ ఏఈ గంగాధర్ తెలిపారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు

- బిఆర్ఎస్ నేతల ఇళ్లపై దాడులు..
- కెటిఆర్‌పై చిల్లర విమర్శలు మానాలి
- బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



మన ప్రగతి న్యూస్ హైదరాబాద్,
రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటి పైన దాడి, నా క్యాంపు కార్యాలయం, పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పైన, సునీత లక్ష్మారెడ్డి పైన , మర్రి రాజశేఖర్ రెడ్డిపైన దాడి చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. రాష్ట్రంలో పూర్తిగా శాంతి భద్రతలు కరువై హత్యలు, ఎక్కువ అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ఆదాయం పడిపోయింది. చిల్లర మాటలు బంద్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశాడు. ఎవడో దుబాయ్‌లో చనిపోతే మా కేటీఆర్‌కు ఏం సంబంధం. ఆ రిపోర్ట్ నీ దగ్గర ఏమైనా ఉంటే రేవంత్ రెడ్డి ముక్కులో పెట్టు-కో. ఈడీ ఎందుకు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చెయ్యడం లేదు, కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డికి అండగా ఉంటు-న్నాడు. కేంద్రంతో సఖ్యతతో ఉంటానని పేరుకే అంటు-న్నావు, నీ వల్ల రాష్ట్రానికి ఒక్క ఉపయోగం జరగలేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేటీ-ఆర్ పైన చేసిన ఆరోపణల్లో రుజువు ఉంటే

మిగతా 2వ పేజిలో..

# స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఇండోర్ ముందంజ

ఐదు అవార్డులు గెల్చుకున్న ఆంధ్రప్రదేశ్.. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న నారాయణ

మన ప్రగతి న్యూస్ **న్యూఢిల్లీ,** కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే 2024-25లో ఇండోర్ వరుసగా 8వ సారి అత్యంత పరిశుభ్రమైన నగరంగా నిలిచింది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఐదు అవార్డులు గెల్చుకుంది. స్వచ్ఛ సర్వేక్షన్-2025 అవార్డుల కార్యక్రమంలో ఏపీ నుంచి విజయ వాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్ విశాఖపట్నం (జీవీఎంసీ), రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్లు అవార్డులు దక్కించుకు న్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఏపీ పురపాలక



మిగతా 2వ పేజిలో..

# ఉనికి చాటుకునేందుకు హరీష్ యత్నం

- పసలేని వాదనలతో ప్రజలను తప్పదోవ పట్టించే చర్యలు
- అసెంబ్లీలో దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు కెసిఆర్ రావాలి
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శ

మన ప్రగతి న్యూస్ హైదరాబాద్,
హరీష్‌రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప అర అంగుళం మెదడు పెంచుకోలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శించారు. హరీష్ రావు వాదనలలో పసలేదన్నారు. ఢిల్లీ మీటింగ్‌లో ఏం జరిగిందో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చెప్పిన తర్వాత హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సిఎంల భేటీపై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మీటింగ్‌లో ఏయే అంశాలు మాట్లాడారో సీఎం రేవంత్ రెడ్డి



మన ప్రగతి
RNI-TEL/2014/56375
శుక్రవారం 18.07.2025

# కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే

**మొదటిపేజీ తరువాయి...** ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా? అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి? హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్‌ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు

34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఇండోర్ ముందంజ

**మొదటిపేజీ తరువాయి...**శాఖ మంత్రి నారాయణ అవార్డులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్ లాల్‌తోపాటు రాష్ట్ర పురపాలక శాఖ అధికారులు, ఆయా కార్పొరేషన్ల అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు అందుకోవడం గర్వకారణమని, ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని మంత్రి నారాయణ హృదయ పూర్వకంగా అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ భారత్ మిషన్‌పై ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించేందుకు ఏపీ సన్నద్ధమవుతోందని, స్వచ్ఛతా కార్యక్రమాలకు ప్రజల సహకారం, అధికారుల అంకితభావం కూడా కీలకమని మంత్రి నారాయణ వెల్లడించారు.

# ఉనికి చాటుకునేందుకు హరీష్ యత్నం

**మొదటిపేజీ తరువాయి...** ప్రెస్‌మీట్ పెట్టి చెప్పినా కూడా హరీష్ రావు మెదడుకు ఎక్కనట్టు ఉంది అంటూ సెటైర్ విసిరారు. హరీష్ అడ్డగోలు వాదనతో, అర్థం లేని తర్కంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. సీఎం మాట్లాడగానే ఏదో ఒకటి మాట్లాడి తన ఉనికిని చాటుకోవాలన్న తపన తప్ప హరీష్ రావుకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు సవాల్ విసిరారన్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనండి లేదా తామే ఫామ్ హౌస్‌కు వచ్చి అక్కడ మాక్ అసెంబ్లీ పెడుతాము పాల్గొనండి అని సవాల్ చేస్తే అక్కడ నుంచి నోరు లేవలేదన్నారు. మళ్ళీ సిగ్గు లేకుండా సవాళ్ల గురించి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రాజెక్టులు కట్టుకున్నా సమస్య లేదు. రాయలసీమను రతనాల సీమ చేస్తాను. బేసిన్లు లేవు, భేషజాలు లేవు అని కేసీఆర్ అంటేనే కదా ఈరోజు వాళ్ళు బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు కడుతున్నది. తెలంగాణకు ద్రోహం చేసి మళ్లీ మీరే సిగ్గులేకుండా కాంగ్రెస్ మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు. మీకు దమ్ముంటే అసెంబ్లీలో పెట్టే చర్చలకు నువ్వు, మీ మామ కేసీఆర్ వచ్చి మీ వాదన చెప్పండని సవాల్ చేశారు. అప్పుడు ఎవరు ఏంటో తెలుస్తుందని అన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి కోడిగుడ్డు మీద ఈకలు పీకుదామని చూస్తే జనం నమ్మరంటూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాదనలు కట్టిపెట్టాలని అన్నారు. బిఆర్ఎస్ నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి పసలేని వాదనలు చేస్తున్నారని మహేశ్ కుమార్ అన్నారు.

## మీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతి

- ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటు
- రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు
- కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన సిఎం రేవంత్

**న్యూఢిల్లీ,** : తెలంగాణలో సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ఐటీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. రాష్ట్రంలో అధునాతన సౌకర్యాలు, పరిశోధన కేంద్రాలు ఉన్నందున మైక్రో ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబులతో కలసి ఆయన కేంద్రమంత్రిని కలిసారు. రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ ఇప్పటికే పరిశోధనా సౌకర్యాలతో, సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులతో ముందంజలో ఉన్నదని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఉద్యోగాలు, పెట్టుబడులు పెరగడంతోపాటు-, దేశీయ టెక్నాలజీ రంగానికి తెలంగాణ కీలక కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రూ.8 వేల కోట్ల విలువైన రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు- హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి వివరించారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం

తగ్గడంతో పాటు- పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. దీంతోపాటు- కాజీపేటలో రైల్వే డివిజన్ ఏర్పాటు- చేసి, ప్రయాణికులకు వేగవంతమైన సేవలు అందించాలన్నారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అనుసంధానాన్ని పెంచి, హైదరాబాద్‌లో రద్దీ తగ్గిస్తుందని సీఎం తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడరేవుకు రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. ఈ మార్గం ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, ఆహార ఉత్పత్తుల ఎగుమతులకు ఉపయోగపడుతుందని వివరించారు. ఇందులో భాగంగా వికారాబాద్ - కృష్ణా (122 కి.మీ. అంచనా వ్యయం రూ.2,677 కోట్లు-), కల్వకుర్తి - మాచర్ల (100 కి.మీ. అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు-), డోర్నకల్ - గద్వాల (296 కి.మీ. అంచనా వ్యయం రూ.6,512 కోట్లు-), డోర్నకల్ - మిర్యాలగూడ (97 కి.మీ. అంచనా వ్యయం రూ.2,184 కోట్లు-) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ మార్గాలు రాష్ట్రంలో అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయ ఎగుమతులకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు- ఐటీ- మంత్రి శ్రీధర్ బాబు, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామ సహాయం రఘురామరెడ్డి, సురేశ్ షెట్కార్ కూడా హాజరయ్యారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్, ఆర్ అండ్ బీ కార్యదర్శి వికాస్ రాజ్, డాక్టర్ గౌరవ్ ఉప్పల్ కూడా ఈ భేటీలో ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ పార్క్, రైల్వే ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చే విషయంలో సహకరిస్తామని హామీ ఇచ్చారు.

# భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర-రాష్ట్రాల పరస్పర సహకారం అవసరం..

**న్యూఢిల్లీ,**
కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారత మండపం 'ఉర్జా మంథన్ 2025' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భారతదేశ ఇంధన భద్రత, సహకార విధానాలపై చర్చ జరిగింది. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి మంత్రులు హాజరై తమతమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ తరఫున హాజరైన మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర-రాష్ట్రాల పరస్పర సహకారం అవసరాన్ని నొక్కి చెప్పారు. తెలంగాణ నాయకత్వాన్ని హైలైట్ చేస్తూ.. రాష్ట్ర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 కింద తీసుకున్న కీలకమైన చర్యలను వివరించారు. బయో ఇంధనాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్‌వర్క్‌లపై దృష్టి సారించి.. ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున శ్రీధర్ బాబు పలు ప్రతిపాదనలు చేశారు.

### నగర గ్యాస్ పంపిణీ నెట్‌వర్క్‌ల విస్తరణ:

హైదరాబాద్ నగరమే కాకుండా.. ద్వితీయ శ్రేణి పట్టణాలలో సీజీడీ నెట్‌వర్క్‌లను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా సమానమైన ఇంధన లభ్యతను పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

### బీజీఎల్‌లో మరిన్ని సీఎన్జీ స్టేషన్లు, పెట్టుబడులు:

సీఎన్జీ స్టేషన్ల సంఖ్యను పెంచాలి. భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌లో పెట్టుబడులను పెంచాలి. తద్వారా తెలంగాణలో పట్టణ, సెమీ-అర్బన్ పైప్డ్ గ్యాస్ మౌలిక సదుపాయాల విస్తరణకు వీలు కల్పించాలని శ్రీధర్ బాబు కేంద్రాన్ని కోరారు.

# హెచ్‌సిఎ అక్రమాల వెనక కెటిఆర్, కవిత

## తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆరోపణ

హైదరాబాద్,జూలై17 హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏలో అక్రమాల వెనుక మాజీ మంత్రి కేటీఆర్ , ఎమ్మెల్సీ కవిత హస్తముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఆరోపించింది. ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు టీసీఏ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో మరికొందరు అక్రమార్కులు కూడా ఉన్నారని.. వారిపైనా విచారణ జరిపించాలని కోరారు. జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలావుంటే ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది.

# బీహార్‌లో నితీష్ ఉచిత వల

## 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఆఫర్

**పాట్నా,** బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో నితీష్ ప్రభుత్వం ఓటర్లపై ఉచితాల వలను ప్రయోగించింది. ప్రజలకు 125 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని గురువారం ప్రకటించారు. మొదటి నుండి రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరలకు విద్యుత్‌ను అందిస్తున్నాము. ఇప్పుడు ఆగస్ట్ 1 నుండి అంటే జులై బిల్లు నుండే రాష్ట్రంలోని గృహ వినియోగదారులు 125 యూనిట్ల విద్యుత్ వరకు ఎలాంటి నగదు చెల్లించాల్సి అవసరం లేదు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 1.67కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ఎక్స్‌లో పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో గృహాల పైకప్పులపై లేదా ప్రభుత్వ స్థలాల్లో సౌరవిద్యుత్ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. కుటీ-ర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటు-ంబాలకు, సౌరవిద్యుత్ ఎ÷-లాంట్లకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, మిగిలిన వారికి ప్రభుత్వం తగిన మద్దతును అందిస్తుందని తెలిపారు. అంటే గృహ వినియోగదారులు ఇకపై 125 యూనిట్ల వరకు విద్యుత్ కోసం ఎటు-వంటి ఖర్చు భరించాల్సిన అవసరంలేదని, రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలో 10,000 మెగావాట్ల వరకు సౌరశక్తి అందుబాటు-లో ఉంటుందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) నేత, మాజీ డిప్యూటీ- సిఎం తేజస్వీయాదవ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తమ నేత 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని ప్రకటించడంతో బీహార్ సిఎం నితీష్‌కుమార్ దిగిరావాల్సి వచ్చిందని ఆర్‌జెడి అధికార ప్రతినిధి శక్తి సింగ్ యాదవ్ ఏద్దేవా చేశారు.

# అసత్య ఆరోపణలకు మూల్యం తప్పదు

**మొదటిపేజీ తరువాయి...**ముందు నిలబడే ధైర్యం లేక చిట్‌చాట్లు చేస్తున్నారు. ఇలా వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సీఎంకు కొత్తకాదు. రేవంత్‌రెడ్డి.. మిమ్మల్ని కోర్టుకు లాగుతా. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు. కేటీ-ఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు. బనకచర్లపై సీఎం అడ్డంగా దొరికారని.. చిట్‌చాట్ పేరుతో తప్పును కప్పిపుచ్చు కునేందుకు యత్నించారని ఆరోపించారు. బనకచర్లపై తాను చేసిన సవాల్‌ను సీఎం రేవంత్ స్వీకరించలేదన్నారు. ఈ అంశంలో ఏపీకి వత్తాసు పలకడాన్ని తప్పుపడుతున్నట్లు- హరీశ్ చెప్పారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు

**మొదటిపేజీ తరువాయి...** చూపించు లేదంటే కేటీఆర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పు రేవంత్ రెడ్డి. లోకేష్, కేటీఆర్‌ను అర్ధరాత్రి పూట కలిశాడు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. అర్ధరాత్రి పోయి కలిసే అలవాటు- రేవంత్ రెడ్డికే ఉన్నది, మా కేటీఆర్‌కు లేదు. ఈ రాష్ట్రం కోసం, ప్రజల కోసం మేము భయపడం. ఏదో ఒకటి చేసి మా పైన కేసులు పెడితే మేము భయపడతాం అని రేవంత్ రెడ్డి అనుకుంటు-న్నాడు. మా పై తెలంగాణ ఉద్యమంలో 300 పైగా కేసులు పెట్టారు. ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు. మా పైన ఇంటిలిజెన్స్ వ్యవస్థతో రేవంత్ రెడ్డి నిఘా పెడుతున్నాడు, మాకేం కాదు. రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకుల ఫోన్లను రోజూ ట్యాప్ చేస్తున్నాడు. మా వెనుక ఇంటలిజెన్స్ వాళ్ళను పెట్టి ఎక్కడ అంటే అక్కడ తిప్పుతున్నారు. మా చుట్టూ నిఘా పెట్టారు. మా అందరి ఫోన్స్ ట్యాప్ అవుతున్నవి. విలేకరుల ఫోన్ ట్యాప్ చేస్తున్నారా. నా తో విలేకరులు మాట్లాడేది ఎలా తెలుస్తుందని అన్నారు.

## నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం

**హైదరాబాద్,జూలై17 :** నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. సాయంత్రం ప్రాంతంలో పలుచోట్ల వర్షం పడడంతో నగర ప్రజలు ఊరట చెందారు. కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, ప్రగతి నగర్, కాప్రా, ఈసీఐఎల్, సైనిక్‌పురి, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, తిరుమలగిరి, బొల్లారం, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, చిలకలగూడ, బేగంపేట, అల్వాల్ ప్రాంతాల్లో వర్షం పడింది. పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

మన ప్రగతి
RNI-TEL/2014/56375
తెలుగు జాతీయ దిన పత్రిక
శుక్రవారం 18 జూలై 2025

## జగన్నాథం ఆశయాలను కొనసాగిస్తాం

- సిపిఎం మండల కార్యదర్శి ఇసంపేల్లి సైదులు



మన ప్రగతి న్యూస్/ నెల్లికుదురు:
పేద ప్రజల కోసం నిరంతరం పరితపించి ప్రజా శ్రేయస్సుకి తన జీవితం అంకితం చేసిన పెరుమాళ్ళ జగన్నాథం ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు అన్నారు. మండల కేంద్రంలో పెరుమాండ్ల జగన్నాథం 44 వ వర్ధంతి వేడుక కార్యక్రమాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో జగన్నాథం వ్యవసాయ కార్మికులు రైతులు గీత కార్మికుల పోరాటాలను కొనసాగించారని, పేద బడుగు బలహీన వర్గాల కోసం పరితపించే వ్యక్తి జగన్నాధమని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. పేద ప్రజలకు సమస్యల పరిష్కారానికి మార్గం ఎర్రజెండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాబు గౌడ్, హనుమంతు, యాకయ్య, నరేష్, శ్రీను, యాదయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## మల్లాపూర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహా ఏర్పాటు



మన ప్రగతి న్యూస్/ హైదరాబాద్, మల్లాపూర్‌బి
మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటుకు భూమి పూజలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, కొండిన్య గౌడ యువజన సంఘం మల్లాపూర్%ఓ% మీర్పేట్ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బహుజన వీరుడు అన్యాయాన్ని అక్రమాన్ని రూపుమాపి గోల్కొండ సామ్రాజ్యాన్ని ఏలిన చక్రవర్తిగా కొనియాడారు ఈ కార్యక్రమానికి
కొండిన్య గౌడ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆర్డీవో



మన ప్రగతి న్యూస్/ భూదాన్ పోచంపల్లి:
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కు అందించే మధ్యాహ్న భోజనాన్ని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి గురువారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సరఫరా చేస్తున్న భోజనా న్ని పరిశీలించారు. ఆర్డీవో వెంట స్థానిక డిప్యూటీ, త హసిల్దార్ నాగేశ్వరరావు, ఆర్.ఐ వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ మృతి



మన ప్రగతి న్యూస్/నర్మెట్ట..
మండలంలోని వెల్దండ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ ఎక్కల దేవి లక్ష్మీనారాయణ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రోజున మృతి చెందారు. రేషన్ డీలర్ల అధ్యక్షురాలు బోడిక ఎల్లమ్మ లక్ష్మయ్య మృతుని పార్థివ దేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట రేషన్ డీలర్లు సబ్బాని శ్రీధర్, పాము దామోదర్,గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల అమలు





- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది
- రేషన్ కార్డుతో పేద కుటుంబాలకు 10 లక్షల కవరేజి తో ఆరోగ్య శ్రీ లబ్ది

మన ప్రగతి న్యూస్ /రాజన్న సిరిసిల్ల /వేములవాడ,
రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేస్తుందని, ఇందులో భాగంగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ పట్టణంలో గల మహా లింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ రూరల్, అర్బన్ మండలానికి చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డు గా మారిందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డు తో పాటు గత ఉమ్మడి రాష్ట్రంలో 2 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ కార్డు అప్పటి ప్రభుత్వం అందించిందని, ప్రస్తుతం మన ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందని అన్నారు.
పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడితే కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ క్రింద చికిత్స పొందే అవకాశం లభించిందని అన్నారు. నేడు వేల సంఖ్యలో వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించి అర్హులకు రేషన్ కార్డులను మంజూరు చేయడంలో కృషిచేసిన అధికారులకు ప్రభుత్వ విప్ అభినందనలు తెలిపారు.
రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా చేయడం ఉగాది నుంచి ప్రారంభించామని, దీనితో రేషన్ కార్డ్ ప్రాముఖ్యత గణనీయంగా పెరిగిందని అన్నారు. రేషన్ కార్డు పొందిన లబ్ధిదారుల్లో భవిష్యత్తులో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామనిఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారిని పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలలోని మహిళలకు 10 లక్షల రూపాయల ప్రమాద బీమా, 2 లక్షల రూపాయల లోన్ బీమా కల్పించామని అన్నారు. పెట్రోల్ బంక్, ఆర్టిసి కు అద్దె బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు అనేక రంగాలలో స్వయం సహాయక మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, ఆదానీ , అంబానీ లకు పోటీగా మన మహిళలు వ్యాపారాలు చేస్తున్నారని అన్నారు.ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు.
ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు.ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ వేములవాడ అర్బన్ మండలంలో 353, రూరల్ మండలంలో 174 నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, వీటి ద్వారా దాదాపు 3,000 మంది పేదలకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు. ప్రజల జీవనంలో రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ , ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో నూతనంగా 14 వేల లబ్ధిదారులకు రేషన్ అందించేందుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు అదనంగా 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో వేములవాడ కమిటీ మార్కెట్ చైర్మన్ రాము, డిఎం సివిల్ సప్లై రజిత తాసిల్దార్లు , లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు సహకరించిన ఇన్స్పెక్టర్‌కి సన్మానం



మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి
కాప్రా గాంధీనగర్లో బోనాలు, ఫలహారపు బండి-తొట్టెల ఊరేగింపు ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై వైభవంగా నిర్వహించడానికి అధికారులను సమన్వయపరిచిన కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ని, శాంతియుతంగా నిర్వహించడానికి సహకరించిన కుషాయిగూడ సి.ఐ భాస్కర్ రెడ్డి, ఎస్. ఐ వెంకన్న లను గురువారం పోలీస్ స్టేషన్ లో సన్మానించి, ధన్యవాదములు తెలిపారు. అనంతరం సి.ఐ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల ఉత్సవాలు, ఫలహారపు బండి తొట్టెల ఊరేగింపు పోలీస్ డిపార్ట్మెంట్ సూచనలు పాటిస్తూ వైభవంగా, శాంతియుతంగా నిర్వహించిన గాంధీనగర్ వెల్ఫేర్ మరియు యూత్ అసోసియేషన్ల ప్రతినిధులను కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి సిఐ భాస్కర్ రెడ్డి అభినందించారు. గాంధీనగర్ వెల్ఫేర్, అధ్యక్షుడు ఎన్ మహేష్, ప్రతినిధులు జి. సత్యనారాయణ, టి. శ్రీహరి, ఎన్. దశరథ్, జి. రామ్ చందర్, బి.రాకేష్, జి.హరి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

- బి బిజెపి జిల్లా నాయకులు..



మన ప్రగతి న్యూస్ / ముస్తాబాద్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఇటీవల అనారోగ్యం కారణంగా గుండెపోటుతో మరణించిన మంగలి రమేష్ కుటుంబాని బిజెపి జిల్లా నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు, ఈ సందర్భంగా వారి కుటుంబానికి వారి వంతుగా 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు.బీజేపీ జిల్లా నాయకులు శీలంరాజు చేతుల మీదుగా బియ్యాన్ని అందజేశారు, ఈ నిరుపేద కుటుంబాన్ని తనవంతుగా దాతలు ముందుకు వచ్చి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని బిజెపి నాయకులు కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు మెరుగుఅంజాగౌడ్. జిల్లా కార్యదర్శి మీసనంజీవ్ కరుణాకర్,నాగరాజు,మంగలిబాలయ్య,శ్రీనివాస్,నారాయణ తదితరులు పాల్గొన్నారు...

## బీబీనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు



మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి
బీబీనగర్ మండల కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డీసీపీ జగదీష్ చందర్ నల్లగొండ ఏసీబీ రేంజ్ అధికారులకు బీబీనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవకతవకలు జరుగుతున్నాయని,న మాచారం ఇవ్వడంతో ఏసీబీ రేంజ్ సహచర అధికారుల టీంతో సోదాలు నిర్వహించడం జరిగింది.ఈ సోదాలో 61,430 రూపాయలు నగదు,రూల్స్ కు విరోధంగా సబ్ రిజిస్టర్ ఆఫీసులో 12 మంది ప్రవేటు ఏజెంట్లు ఉండడం జరిగింది. కార్యాలయంలో సిసి కెమెరాలు పనిచేయక నిర్లక్ష్యంగా ఉండడం,రికార్డు నిర్లక్ష్యం వహించడం,93 రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లు కార్యాలయంలో ఉండకూడదు.సబ్ రిజిస్టర్ తాడికొండ నరేష్ నిర్లక్ష్యం వహించారు.కనుక ప్రభుత్వానికి ఫిర్యాదు పంపిస్తాం తగిన చర్యలు ప్రభుత్వమే తీసుకుంటారని చెప్పారు.

## ప్రజా ప్రభుత్వం లో మహిళల అభ్యున్నతికి కృషి



మన ప్రగతి న్యూస్/తిమ్మాపూర్:
మహిళలు తమ శక్తి సామర్థ్యాలతో ఎదగాలని ప్రభుత్వం మహిళ సంఘాలకు కృషి చేస్తుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో సాయిరాం గార్డెన్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ శక్తి సంబరాలలో మహిళ సంఘాలు బతకమ్మ,బోనాలు కోలాటాలతో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి దీపం ఇల్లాలు,సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తున్న మహిళా శక్తికి సర్కార్ పెద్దపీట వేసిందన్నారు. మహిళలు ఆర్థికంగా,శక్తివంతంగా ఎదిగేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ, వారికి భరోసా కల్పించడమే సమాజంలో వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే సర్కార్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, ప్రాజెక్టు మేనేజర్లు సుధారాణి,తిరుపతి,వెంకట్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ, నాయకులు రమణారెడ్డి,శ్రీనివాసరావు,రాజేందర్ రెడ్డి, అనిల్ కుమార్,శ్రీనివాస్,లక్ష్మారెడ్డి, మహమ్మద్ సయ్యద్,కమలాకర్, చంద్రమౌళి,ఎల్లారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

మన ప్రగతి
శుక్రవారం 18 జూలై 2025

## పల్లా రాజేశ్వర్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యేల పరామర్శ



మన ప్రగతి న్యూస్/ రామన్నపేట:
ఇటీవలే కాలు విరిగి విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జనగాం నియోజకవర్గ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డిని గురువారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య,మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆయన నివాసంలో కలిసి పరామర్శించి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం-పిఆర్టియు



మన ప్రగతి న్యూస్/రామన్నపేట:
మండల కేంద్రంలో గల సంజీవయ్య నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో టిఆర్టియు సభ్యత నమోదు కార్యక్రమం,పిఆర్టియు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి, జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ భీమిడి ఉపేందర్ ప్రారంభించారు తరువాత వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై పిఆర్టియు రాజీలేని పోరాటం చేస్తుందని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను త్వరగా ప్రభుత్వం అందించే విధంగా కృషి చేయడంతో పాటు సిపిఎస్ రద్దు, హెల్త్ స్కీమ్ అందుబాటులోకి తీసుకురావడానికి శాయశక్తుల ప్రయత్నిస్తున్నామన్నారు. బదిలీలతో కూడిన ప్రమోషన్లు ఇప్పించే ప్రయత్నంలో ఉన్నట్లు,గతంలో మాదిరిగా కాకుండా బీఈడీ అర్హత కలిగినటువంటి ఉపాధ్యాయులకు కూడా ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ పోస్టుకు అర్హులుగా ఉండేటట్టు ప్రయత్నిస్తున్నామని తెలియజేశారు. పండిట్, పీఈటీల ఖాళీలను అర్హులైన ఎస్జీటీలతో నింపాలని వీరు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లింగాచారి, అబ్దుల్ రహీం ,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ చుక్కార విజయ్ కుమార్,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిరంజన్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్వాల్ రెడ్డి,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు,పెద్దబోయిన మణి, మనోహర్,భాస్కరాచారి,సతీష్ కుమార్,అబ్దుల్ ఖయ్యూం ,కృష్ణ, రఘురాంరెడ్డి,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై,బెల్టులు బహుకరణ





మన ప్రగతి న్యూస్ /రామన్నపేట :
కక్కిరేణి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం గ్రామ వాస్తవ్యులు కారంపూడి గాయత్రీ కృష్ణమాచార్యులు వారి తల్లిదండ్రులు కీ.శే.కారంపూడి అనసూయమ్మ, సీతారామానుజచార్యుల జ్ఞాపకార్థంగా 110 మంది విద్యార్థులకు టై , బెల్టులు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లో భాగంగా ఉడతా భక్తిగా నాకు తోచిన సహాయాన్ని నిరంతరం గ్రామంలో చేస్తూ, పుట్టిన ఊరిని,చదువుకున్న మన ఊరి బడిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి భాధ్యత అని,నాతోటి మిత్రుల సహాయంతో పాఠశాలలో ఉన్న వరండాలకి గ్రిల్స్ ఏర్పాటు చేయుటకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.తరువాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలకు అనునిత్యం సహాయ సహకారాలు అందిస్తున్న దాతకు ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు కలిసి చిరు సత్కారం చేశారు. పాఠశాలకు సహకరిస్తున్న దాతలకు మరొక సారి కృతజ్ఞతలు తెలుపుతూ ఇంకా కొన్ని మౌలిక సమస్యలు తీర్చుకొనుటకు గ్రామంలోని దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ పిట్ట రాంరెడ్డి ,పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ చిల్ల ప్రేమలత మురళీకృష్ణ,ఉపాధ్యాయులు జి.గణేష్, పి.గోపాల్ రెడ్డి , స్వర్ణలత , ప్రశాంతి ,సామాజిక కార్యకర్త వేముల సైదులు,కన్నెబోయిన యాదయ్య , అంకిరెడ్డి నరసింహ,తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం





- **ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి**
- **సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది**
- **లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ**
- **ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

మన ప్రగతి న్యూస్ /ఆత్మకూరు:
పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని జిఎస్ఆర్ గార్డెన్లో ఆత్మకూరు మండల పరిధిలోని గ్రామాలలో పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ముందుగా రేషన్ డీలర్లు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మకూరు మండలానికి చెందిన 428 మంది లబ్ధిదారులకు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.గత 18 నెలలుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమానికి నా మొదటి ప్రాధాన్యత అని, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.గత ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు, మార్పులు, చేర్పుల కోసం పదేళ్లపాటు నిరీక్షణ చేశారని, రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దూరమయ్యాయి అని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు.పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామని అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బీరం సునందా సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు,మండల ప్రధాన కార్యదర్శులు వెల్దే వెంకటేశ్వర్లు, గుండెబోయిన శ్యామ్, మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు,కంచ రవికుమార్, బూర రాజేందర్, మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ యుద్ధం సాంబయ్య, రాష్ట్ర యూత్ నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జైపాల్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి ఎండి గఫూర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎగితే లింగయ్య, లక్కర్స్ కుమారస్వామి, కిన్నెర ప్రేమ్చంద్, ముద్దం కృష్ణంరాజు, మండల రేషన్ డీలర్స్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన భూములను సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యం..మంత్రి పొంగులేటి

- **తిమ్మంపేట వద్ద రూ.9 కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకం ప్రారంబం 884 ఎకరాలకు అందనున్న సాగునీరు**



మన ప్రగతి న్యూస్/ములకలపల్లి
గిరిజన ప్రాంతాల్లోని గిరిజన భూములను సస్యశ్యామలం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రెవిన్యూ,గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ములకలపల్లి మండలంలోని తిమ్మంపేట ఎత్తిపోతల పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ రూ.9 కోట్ల వ్యయంతో పాములేరు వాగుపై నిర్మించిన ఎత్తిపోతల పథకం వలన ఈ ప్రాంతంలోని 884 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందనుందని అన్నారు. ఈ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం చేకూర్చనుందని తెలిపారు. ఈ ప్రాంతంలోనీ గిరిజన,గిరిజనేతరుల భూముల సస్యశ్యామలం కానున్నాయని తెలిపారు.గత ప్రభుత్వం కృష్ణా, గోదావరి జలాల విషయంలో కేంద్ర ప్రభుత్వంతో మనం కలిసి నాటకా లాడిందని, రాష్ట్రానికి అన్యాయం చేసిందని ఆరోపించారు .కానీ ఈ ప్రభుత్వం మాత్రం రైతుల అభివృద్ధి కోసం పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐడిసి చైర్మన్ మువ్వ విజయబాబు, ఐటిడిఏ పిఓ రాహుల్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర రావు, జిల్లా నాయకులు బత్తుల అంజి, తహశీల్దార్ ఎంపి సత్యనారాయణ, ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మళ్లీ సారే కావాలంటున్నారు తెలంగాణ ప్రజలు

- **వజ్జపెల్లి రాజు బిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట మండల సీనియర్ నాయకుడు.**



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్
జమ్మికుంట బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వజ్జపెల్లి రాజు మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పార్టీ కార్యకర్తలు అందరం సిద్ధంగా ఉన్నామని ధీమా వ్యక్తపరిచారు తదనంతరం పార్టీ గ్రామ మండలనాయకులతో రాజు మాట్లాడుతూ స్థానిక సంస్థలన్నీ ఎన్నికలు ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచులు మున్సిపాలిటీలు ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ప్రజలందరూ పార్టీ శ్రేణులు అందరూ ఎన్నికలను ఎదుర్కొనే అందుకు సిద్ధంగా ఉన్నారు మళ్లీ తెలంగాణలో కెసిఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు కెసిఆర్ పదేళ్ల పాలనలో వర్షాలు సమృద్ధిగా కురువగా నేడు ప్రకృతి సహకరించడం లేదని పేర్కొన్నాడు రైతుల సంక్షేమాన్ని పక్కన పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వ శ్రేణులను మోసం చేస్తుందని విమర్శించారు. రైతు భరోసా పథకం కేవలం ఎన్నికల ముందు ఒకసారి ఇచ్చి సంబరాలు చేసుకోవడం విడ్డూరమని కేసీఆర్ హయాంలో 11 సార్లు ఇచ్చినప్పుడు ఎన్నిసార్లు సంబరాలు చేసుకున్నాము అడిగారు రైతు మరణాలపై గతంలో ఇచ్చే రూపాయలు ఐదు లక్షల బీమాను నేడు నిలిపివేయడాన్ని తప్పు పట్టాడు అధికారులు ప్రజల పక్షంగా పనిచేయాలని అధికార పార్టీకి అనుకూలంగా కాకుండా నిజాయితీగా వ్యవహరించాలని తను కోరాడు.


## 23న విద్యా సంస్థల బంద్ ను జయప్రదం చేయండి...!!

- **ఎస్ఎఫ్ఐ,పి.డి.ఎస్.యు, ఏఐఎస్ఎఫ్,విద్యార్థి సంఘాల నేతలు పిలుపు.**



మన ప్రగతి న్యూస్/మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని,ఈనెల 23న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయాలని పి.డి ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు,ఏఐ ఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్ పిలుపునిచ్చారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బట్టు అంజయ్య స్మారక భవన్ లో ఎస్ఎఫ్ఐ,పి.డి.ఎస్. యు,ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కనీసం విద్యా శాఖ మంత్రి లేని పరిస్థితి ఉందని విమర్శించారు.ఎన్నికల ముందు విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి,ఇచ్చిన హామీని మరిచారని అన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8500 కోట్ల పెండింగ్స్ స్కాలర్షిప్లు ఉండడం వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలేజీ హాస్టల్లకు సొంత భావనాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెగ్యులర్ డిఈఓ లను నియమించాలని,పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులను విడుదల చేయాలని అన్నారు.లేనియెడల వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్,పి. డి.ఎస్.యు.జిల్లా కోశాధికారి మహేష్,జిల్లా నాయకులు సుశ్మాంత్,విజయ్,వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు గ్యాస్ స్టవ్, సిలిండర్ అందజేసిన శ్రీకాంత్ రెడ్డి



మన ప్రగతి న్యూస్/ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి :
సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల్ లో చిన్న కిష్టాపూర్ గ్రామ లో ప్రాథమిక పాఠశాలలో గ్యాస్ సదుపాయం లేకపోవడంతో వంట సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన శ్రీకాంత్ రెడ్డి సుమారు రూ.10,000 విలువైన గ్యాస్ స్టవ్,గ్యాస్ సిలిండర్తో పాటు వంట సామాగ్రిని అందజేయడం జరిగింది.అలాగే విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజు గౌడ్,చంద్ర%శీ% ముదిరాజ్,శ్రీనివాస్ చారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి అశోక్, ఉపాధ్యాయులు సుధారాణి,వెంకటేశం,రేఖ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పంజాల ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడతాం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం
- బి ఆర్ ఎస్ కార్యకర్తల విస్తృత సాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



మన ప్రగతి న్యూస్/వనపర్తి/ఆత్మకూర్

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలే బి ఆర్ ఎస్ ను గెలిపిస్తాయని మక్తల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం రోజు వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని స్థానిక జివిఆర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటుచేసిన బి.ఆర్.ఎస్ కార్యకర్తల విస్తృత సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా నేటికీ ఒక్క హామీ కూడా అమలు చేయడం లేదని గారడి మాటలతో గద్దెకెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బారాస కార్యకర్తలు కష్టపడి ప్రతి ఇంటింటికి 10 సంవత్సరాలలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకువచ్చిక స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ సత్తాను చూపాలని అనునిత్యం కార్యకర్తలకు అండగా ఉంటూ బి ఆర్ ఎస్ పార్టీ కోసం కృషి చేసిన కార్యకర్తలకే తగ్గిన ఫలితం ఉంటుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ గులాబీ జెండా రెబరెప్పలడాలని కార్యకర్తలకు భరోసానిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చిట్టెం సుచరిత, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్, ఆత్మకూరు మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎం రవి కుమార్ యాదవ్,మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్లు, సీనియర్ నాయకులు వీరేశలింగం, సింగిల్ విండో డైరెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మండ్ల రామకృష్ణ, చెన్నయ్య, మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వి. రవికుమార్



మన ప్రగతి న్యూస్ /గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి:

గజ్వేల్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వి.రవికుమార్, తదనంతరం గురువారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ, ఐపీఎస్ ని కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని,గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ హెల్మెట్ వినియోగము,త్రిబుల్ రైడింగ్ తదితర అంశాల గురించి వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించాలని తెలిపారు.

## అనాధ వృద్ధ శరణాలయంలో నాగరాజు జన్మదిన వేడుకలు

- వృద్ధులకు పది రోజులు సరిపడా నిత్యావసరకులు, పండ్లు పంపిణీ
- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాగరాజు



మనప్రగతి న్యూస్/దేవరుప్పుల:

దేవరుప్పుల మండలంలోని చౌడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని సీతారాంపురం ప్రేమా సదన్ అనాధ వృద్ధ శరణాలయంలో వృద్ధులకు పండ్లు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి అనాథ వృద్ధుల మధ్య ఘనంగా జన్మదినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. అనంతరం వృద్ధులతో కాసేపు వారు సరదాగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధ వృద్ధుల మధ్య జన్మదినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషం ప్రేమ ఆప్యాయత కలిగించాయని సమాజానికి ఒక మంచి సందేశాన్ని కలిగించాననే తృప్తి కలిగిందని తెలిపారు.కేకులు కట్ చేయడం బాంబులు కాల్చి వృధా ఖర్చులు పెట్టే బదులు పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకల సందర్భంగా అనాధాశ్రమాలకు వెళ్లి వారికి సహాయం అందించడం ద్వారా మంచి సంతృప్తి కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇనుముల నాగరాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ చేయూత...

# మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






- కుల,మత,రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్:

మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిజాయితీతో పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రి గురువారం సత్తుపల్లి లోని రాణి ఈవెంట్ ఫంక్షన్ హాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉందని, కదం తొక్కి, పెద్దఎత్తున మహిళలు సంబరాలకు వచ్చారని, అందరి దీవెనలు, ఆశీస్సులతో ఇందిరమ్మ ప్రభుత్వం 18 నెలలు పూర్తి చేసుకుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఆరా కొరా మంచి పనులను కొనసాగిస్తూ, ప్రజల కోరికలు తీరుస్తూ, ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ ముందుకు వెళు తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామని, ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పొందిన ఆడబిడ్డల కళ్ళలో ఆనందం చూస్తుంటే కొందరు ఓర్వలేక పోతున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని, ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు. కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.దేశంలో మరెక్కడా లేని విధంగా ఉగాది నుండి 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని, మహిళల కోసం రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. పేదవాడి ఆరోగ్యాన్ని కాపాడాలని, రాజీవ్ ఆరోగ్య శ్రీ లబ్దిని 10 లక్షలకు పెంచామని మంత్రి అన్నారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఉద్దేశ్యంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు.జూలై 12 నుంచి జూలై 21 వరకు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి కరెంట్ వ్యాపారం నిర్వహించేలా, రైస్ మిల్లుల నిర్వహణ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు మహిళల ద్వారానే చేపడుతున్నట్లు, ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులు, నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల మహిళా కమిటీలచే చేపడుతున్నట్లు అన్నారు. ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం కల్పిస్తున్నామని అన్నారు.మహిళా సంఘాల సభ్యులకు 2 లక్షల రూపాయల లోన్ బీమా, 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి సరఫరా చేస్తున్నామని, మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ప్రతి మండలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉంటుందని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపుల నిర్మాణం గత ఇందిరమ్మ హయాంలోనే జరిగిందన్నారు. ఇప్పుడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారన్నారు. ఒకప్పుడు ఆడవారు ఇంటికే పరిమితమయ్యేవారని, రాను రాను గత అంధకారం నుండి ఇప్పుడు వెలుగు లోకి వచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మంది మహిళా సభ్యులు మహిళా గ్రూపుల్లో ఉండగా, కోటి మందికి చేర్చి, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ముందుకు వెళుతుందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సత్తుపల్లి నియోజకవర్గంలో 2200 క్రొత్త రేషన్ కార్డులు, 12 వేలకు పైగా రేషన్ కార్డుల్లో క్రొత్త సభ్యుల చేర్పు, కార్డులో ప్రతి సభ్యునికి 6 కిలోల సన్నబియ్యం, రైతు భరోసా, రైతు భీమా, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు కనీస మద్దతు ధర తో పాటు, 500 రూపాయల బోనస్, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు, సత్తుపల్లి కి అదనంగా మరో 1500 ఇందిరమ్మ ఇండ్లు, ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.డ్వాక్రా మహిళలకు సోలార్ యూనిట్, ఆర్.టి.సి. అద్దె బస్సులు, స్త్రీ టీ లు, షీరాక్స్ సెంటర్లు ఇచ్చినట్లు, త్వరలో రైస్ మిల్లులు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇంకనూ మహిళా సంఘాల్లో నమోదు కాని వారుంటే వెంటనే కావాలన్నారు. ప్రభుత్వం 15-19 సంవత్సరాల వయస్సు, 65 సంవత్సరాలు దాటిన, దివ్యా%శీ%గులకు ప్రత్యేక సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకుందన్నారు. మహిళలు ముందుకు వస్తే ఎక్కని ఎత్తు లేదని, అందుకొని అవకాశం లేదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఆర్టీసీ బస్సులు, మహిళా మార్ట్, డెయిరీ షెడ్డులు, చాలా యూనిట్లు ఏర్పాటు చేశామని, ఇదంతా మహిళల పొదుపుతోనే సాధ్యమైందని అన్నారు. ఒక మహిళను చదివిస్తే ఒక కుటుంబం, తరం బాగు పడుతుందని, అదే ఒక పురుషుణ్ణి చదివిస్తే, అతను మాత్రమే బాగుపడతాడని అన్నారు. ఒక మహిళ చేతిలో డబ్బు అందితే, అది అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇప్పుడు మహిళలు ఇన్వెస్టర్ స్థాయికి వెళ్లారని, కుటుంబాలు బాగుపడాలని, పిల్లలు బాగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అశ్విని మాట్లాడుతూ, తాను డబల్ బెడ్ రూమ్ కు అన్ని అర్హతలు కల్గివున్నానని, గత ప్రభుత్వంలో ఎన్నో సార్లు జాబితా లో మొదటగా తన పేరు వచ్చిన, తుది జాబితాలో తన పేరు ఉండేది కాదని అన్నారు. ఎవ్వరిని అడిగిన సమాధానం ఉండేది కాదని, స్వంత ఇల్లు లేక, కిరాయి ఇంట్లో, కొద్దిపాటి సంపాదనతో ఎన్నో ఇబ్బందులు పడ్డానని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాగానే, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, బేస్మెంట్ లెవల్ నిర్మాణం పూర్తి కాగానే, మొదటి విడత డబ్బులు పడ్డాయని, చాలా సంతోషంగా ఉందని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని 4819 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 68 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను, లోన్ భీమా క్రింద 45 మంది సభ్యులకు గాను రూ. 46.87 లక్షల చెక్కును సభ్యుల సంఘాలకు, ప్రమాద భీమా క్రింద ఇద్దరు సభ్యుల నామినీ ఖాతాల్లో 10 లక్షల చొప్పున 20 లక్షలు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో జయశ్రీ, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలత, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సత్తుపల్లి నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపిడివో లు, కల్లూరు, సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్లు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎఫ్ఎస్సి చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు కంబలాపురం రాము



మన ప్రగతి న్యూస్/వనపర్తి/ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్గా మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ గురువారం రోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంబలాపురం రాము, ఆత్మకూరు మండల బిజెపి సీనియర్ నాయకులు స్థానిక తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో వారిని మర్యాదపూర్వక కలిసి చైర్మన్ కి అభినందనలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు అమ్మపురం అశ్విన్ కుమార్,కే.ఆనంద్,మండల సూరి, ఎం.ఎస్ సమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి




మన ప్రగతి న్యూస్ /రామన్నపేట :

ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక అధికారి భీమ్ సింగ్.కమిషనర్ సూచనల మేరకు అధ్యాపక బృందానికి మరియు విద్యార్థిని విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో భీమ్ సింగ్ ప్రభుత్వ కళాశాలలను ఏ విధంగా బలోపేతం చేయాలి అని, కళాశాలలో ప్రవేశాల సంఖ్యను పెంచే అన్ని రకాల వనరులను వినియోగించుకోవాలని వివరించారు. తర్వాత అధ్యాపకులకు మరియు విద్యార్థులకు ఉన్నటువంటి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ తమ గ్రామాల నుండి రామన్నపేట పట్టణానికి బస్సులు లేవని అధికారికి వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రసూనాదేవి, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మన ప్రగతి
RNI-TEL/2014/56378
శుక్రవారం 18 జూలై 2025

## విద్యుత్ వైర్లు కింది పడిన పట్టించుకోని.. విద్యుత్ శాఖ అధికారులు..



మన ప్రగతి న్యూస్/హత్నూర:
తీగలు గాలిలో రైతుల ప్రాణాలు అరచేలో అన్న చందంగా విద్యుత్ శాఖ అధికారుల పని తీరుపై రైతులు మండిపడుతున్నారు,విద్యుత్ వైర్లు కిందికి పడుతున్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రమాదంగా ఉన్న విద్యుత్ వైర్లకు మరమ్మతు చేయాలని అనేక సార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని గోవింద్ రాజ్ పల్లి గ్రామానికి చెందిన రైతులు బేగారి నరసయ్య ముత్తయ్య, లచ్చయ్య, లింగమయ్య , అరిగే నర్సింలు, మోద్గులమల్లయ్య, మాదారం శేఖర్, సున్నాపు సత్యయ్య, ఎరుకలి యాదయ్య, పొలాలలో విద్యుత్ వైర్లు ఉన్నాయి, స్తంభాల మధ్య దూరం ఎక్కువ ఉంది, దీంతో వైర్ చేతికందే ఎత్తులో వేలాడుతున్నాయి. ఆ రైతు పొలాల సాగుకు వైర్లు ఇబ్బందిగా ఉండడంతో కర్రల సహాయంతో వైర్లను ఉంచారు. గాలులు వీచినప్పుడు మూడు వైర్లు ఒక దానికి ఒకటి షార్ట్ సర్క్యూట్ సంభవించి వైర్లు తెగి పడుతున్నాయని, విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడి మోటర్లు కాలిపోవడం జరుగుతుందని రైతులు వాపోతున్నారు. వైర్లు పొలంలో పడి రైతుల ప్రాణాలు పోతే తప్ప స్పందించరా. అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు వెంటనే పొలంలో వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని. అవసరం ఉన్నచోట అదనంగా స్తంభాలు పాతాలని రైతులు కోరుతున్నారు.

## గ్రోమోర్ సంస్థ ఆధ్వర్యంలో నానో ఎరువులపై అవగాహన సదస్సు



మన ప్రగతి న్యూస్ /ఏన్కూర్:
ఏన్కూర్ మండలంలోని ఆరికాయలపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం కోరమండల్ గ్రోమోర్ సంస్థ ఆధ్వర్యంలో నానో యూరియా, నానో డీఏపీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వ్యవసాయ అధికారి నరసింహారావు పాల్గొని నానో ఎరువుల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు.నానో ఎరువుల వినియోగం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించుకోవచ్చని, భూసారం పరిరక్షించుకోవచ్చని ఆయన తెలిపారు. నానో యూరియా , నానో డీఏపీ వంటి ఉత్పత్తుల వినియోగంతో సంప్రదాయ ఎరువులపై ఆధారపడే అవసరం తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా మార్కెటింగ్ మేనేజర్ పొన్నం బాలకృష్ణ, స్టోర్ మేనేజర్ పునాటి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీకాంత్,బాలకృష్ణ, లహరి, నవ్య, భవ్య, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## చిప్పకుర్తి శ్రీనివాస్ కుంచె నుండి జాలు వారిన అద్భుతమైన చిత్రాలు...

మన ప్రగతి న్యూస్/ చెన్నూరు నియోజకవర్గ ప్రతినిధి
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు చిప్పకుర్తి శ్రీనివాస్ కుంచె నుండి అద్భుతమైన చిత్రాలు వేసి ఆకట్టుకుంటున్నారు. ఇప్పుటి వరకు శ్రీనివాస్ తన పెయింటింగ్ చిత్రాలతో ఎన్నో ప్రదర్శనలు చేసారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, లక్నో, వెస్ట్ బెంగాల్ వంటి రాష్ట్రాలలో చిత్రకళ ప్రదర్శనలు చేసారు. శ్రీనివాస్ వేసిన చిత్రాలకు ఎన్నో అవార్డులు, రివార్డులు పొందాడు. శ్రీనివాస్ కు చిన్నప్పటి నుండి చిత్రకళ మీద ఇష్టము ఉండటంతో ఇంటర్మీడియట్ తరువాత హైదరాబాద్ లోని శ్రీ వెంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్,



(ఉస్మానియా యూనివర్సిటీ) లో బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ పూర్తి చేసాడు, చిత్రకళ లో భిఎఫ్ఎ, టిటిసి పట్టా పొందారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో కొన్ని సినిమాలకు పెయింటింగ్ లు వేసారు, కరోనాపై ఇతడు గీసిన చిత్రాలకు మంచి గుర్తింపు వచ్చింది. సామాజిక సమస్యలను ఇతివృత్తాలు గా తీసుకుని సృజనాత్మక చిత్రంగా గీయడం లో చిప్పకుర్తి శ్రీనివాస్ ది విలక్షణమైన శైలి. శ్రీనివాస్ ప్రస్తుతం జైపూర్ మండలం లోని కుందారం ఉన్నత పాఠశాలలో ఆర్ట్ టీచర్ గా చేస్తున్నారు... ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చిత్రకళ లో అనేక రాష్ట్ర స్థాయి



ప్రదర్శనలకు పంపించనని, అకాడమీ స్థాపించి దాని ద్వారా ఎంతో మందికి ఉచితంగా డ్రాయింగ్ తరగతులు నిర్వహించనని, ప్రభుత్వం నిర్వహిస్తున్న టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు (టిసిసి) పరీక్షలకు ఉచితముగా శిక్షణ ఇస్తున్నానని, ఎంతో మంది చిత్రకారులు గా తయారు చేసి వారికి పనిని కల్పించడం చాలా సంతోషము గా ఉందని, నాకు నచ్చిన పనిని పది మందికి నేర్పించడం చాలా సంతోషము అని అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

మన ప్రగతి న్యూస్ / రామన్నపేట:
మండల పరిధి గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో గ్రామ శాఖ కార్యదర్శుల సమావేశం ఆనగంటి నగేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి జల్లెల పెంటయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల గ్రామాల్లో పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని అధ్యయనం చేసి వారికి అండగా పోరాటం చేయాలని అన్నారు. ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి ప్రజలను ఓటు సరుకుగా మార్చుకొని గద్దెనెక్కి ప్రభుత్వాలు ప్రజల్ని మోసగిస్తున్నాయని అన్నారు. పెరుగుతున్న ధరల భారంతో మోయలేని ఖర్చులతో, చేసిన పనికి కనీస కూలీ అందక ప్రజల జీవనం ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు.నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తూ నిబద్ధతగా నిజాయితీగా పోరాడే సిపిఎం పార్టీ మాత్రమే ప్రజలకు ప్రత్యామ్నాయమని తెలిపారు. గత కొంత కాలం నుండి సిపిఎం అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని ప్రతి సమస్యకు పోరాటమే మార్గం తప్ప వేరేది కాదని తెలిపారు. కేంద్రంలో ఉన్న





బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య వైశాల్యాలు పెంచుతూ మత ఉన్మాద ధోరణితో గ్రామీణ ప్రాంతాల్లో ముందుకొస్తుందని బిజెపి విష బీజాన్ని నిలువరించేందుకు సిపిఎం కార్యకర్తలు మరింత కృషి చేయాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం గెలుపు కోసం కార్యదీక్షతో పనిచేయాలని, ప్రజల్లో సిపిఎం పట్ల అమితమైన నమ్మకం ఉందని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, మూషం నరహరి, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, గ్రామాల శాఖా కార్యదర్శులు కొమ్ము అంజమ్మ,జోగుల ధనలక్ష్మి, గంటెపాక శివకుమార్,కూనూరు మల్లేశం,గోగు లింగస్వామి, గుండాల ప్రసాద్, శానకొండ వెంకటేశ్వర్లు, పావిరాల మత్స్యగిరి,గంగాదేవి మల్లేష్, దోమలపల్లి నరసింహ, ఆముద ఆంజనేయులు, గుణగంటి మల్లేశం, కంబాలపల్లి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## టేకుర్తి మోడల్ స్కూల్ నైట్ వాచ్ మెన్ ని తొలగించాలని వారధి సెక్రటరీ కి వినతి...!

- నిందితుడు గడ్డి కొమురయ్య పైన హత్యయత్నం కేసు నమోదు.
- 15 రోజులు జైల్ శిక్ష అనుభవించి బేయిల్ విడుదల.
- కేసు కోర్టు పరిధిలో ఉండగా నైట్ వాచ్మెన్ డ్యూటీ చేస్తున్న వైనం.
- బాధితుడు అనిల్ కుమార్ వారధి సెక్రటరీకి వినతి.





మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్
ఇల్లందకుంట మండల పరిధిలో మే నెలలో గడ్డివానిపల్లిలో జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుడిగా ఉన్న గడ్డి కొమరయ్య టేకుర్తి మోడల్ స్కూల్ లో నైట్ వాచ్మెన్ గా అవుట్ సోర్సింగ్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్నాడు. గడ్డివానిపల్లికి చెందిన ఇలవేణి అనిల్ కుమార్ అతని భార్య పైన గొడ్డలితో నరికాడు ఇట్టి కేసు విషయంపై 15 రోజులు జైలు శిక్ష అనుభవించి బెయిల్ పై బయటకు వచ్చాడు. కేసు కోర్టు పరిధిలో ఉండగా మళ్లీ నైట్ వాచ్ మెన్ గా టేకుర్తి మోడల్ స్కూల్లో చేయడంతో బాధితుడు అనిల్ కుమార్ గురువారం జిల్లా వారధి సొసైటీ సెక్రటరీ ఆంజనేయులు కీ కొమురయ్యను నైట్ వాచ్మెన్ గా విధుల నుండి తొలగించాలని వినతి పత్రం సమర్పించారు. దీంతో వారధి సెక్రటరీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దగ్గరినుండి రిపోర్టు తెప్పించుకొని విధుల నుండి తొలగిస్తానని హామీ ఇచ్చాడు.

## జమ్మికుంట బిజెపి పార్టీలో వర్గ పోరు లేదు

- పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చెయ్యండి

మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్
జమ్మికుంట పట్టణంలో బిజెపి వర్గ పోరు అనే విషయం నిన్న ఈటెల రాజేందర్ వర్గం సీక్రెట్ మీటింగ్ పెట్టుకుని వర్గ పోరు నడుస్తుందని తెలియజేశారు అసలు బిజెపి పార్టీలో వర్గ పోరూ అనేది ఉండదు కావల్చుకుని పార్టీని బదనాం చేయడానికి తప్ప మరొకటి ఏమీ లేదు పార్టీనీ నమ్ముకుని ఉన్న వ్యక్తులకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి



ఉన్న వ్యక్తులకు పార్టీ ఏదో ఒక రోజు గుర్తింపునిస్తుంది ఆనాడు నరేంద్ర మోడీ ఒక బీజేపీ పార్టీ కార్యకర్త అలాగే ఆయన కార్యకర్తగా ఉంటూ చాయ్ అమ్ముకునే వ్యక్తి కానీ ఈ రోజు ఆయన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాడు కాబట్టి ఈరోజు ప్రధానిగా అవకాశం ఇచ్చి పార్టీనీ ముందుకు సాగిస్తుంది అలాగే కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఒకనాడు బిజెపి కార్యకర్తగా పనిచేసే ఆ తర్వాత పార్టీని కార్యకర్తగా ఉంటూ ముందుకు సాగిస్తూ కెడీసీసీ మెంబర్ గా ఉండి ఆ తర్వాత కార్పొరేటర్ గా గెలిచి ఈనాడు ఒక కేంద్ర మంత్రిగా ఉన్నారు అంటే దీని అంతటికి కారణం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటం కొత్త పాత అని తేడా ఏమీ లేదు పార్టీ జెండా కింద పార్టీ సిద్ధాంతాల కింద బిజెపి పార్టీకి అందరూ సమానులే ఈ విషయాన్ని ప్రతి ఒక్క కార్యకర్త గుర్తుపెట్టుకుని పార్టీ సిద్ధాంతాల కింద కట్టుబడి పని చెయ్యండి పదవులు అవే వస్తాయి అని వారు అన్నారు.

## విద్యారంగ స్ఫూర్తిగా చప్పిడి వెంకటేశ్వర్లు

- అధ్యాపకుడికి ప్రజానివాళి



మనప్రగతి న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాపర్
విద్యారంగానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శ అధ్యాపకులు చప్పిడి వెంకటేశ్వర్లు మృతి విద్యాభిమానుల్లో లోతైన శోకాన్ని కలిగించింది. తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా సేవలందిస్తున్న ఆయన అనారోగ్యంతో ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. వయస్సు సుమారు 58 సంవత్సరాలు.జీవితమే విద్యకు అంకితంచిన్ననాటి నుండి ఎన్నో కష్టాలను అధిగమిస్తూ, విద్యను నేర్చి ఉద్యోగాన్ని సాదించేందుకు ఎన్నో పోరాటాలు చేసిన వెంకటేశ్వర్లు ఖమ్మంలోని రామచంద్ర డిగ్రీ కళాశాలలో విద్యాభ్యాసం చేసి, ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పేదరికాన్ని జయించి ప్రభుత్వ లెక్చరర్ ఉద్యోగాన్ని సాధించి, అదిలాబాద్, మంచిర్యాల, మధిర, ఖమ్మం, తొర్రూరు వంటి పలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల జీవన దిశను మార్చే మార్గదర్శకులుగా నిలిచారు.నిరాడంబర జీవితం ఎనలేని సేవసామాన్య కుటుంబం నుండి వచ్చిన ఆయన, ఎవరి సహాయం లేకుండా కేవలం తాను చదివిన విద్యను ఆయుధంగా మార్చుకొని ప్రభుత్వ ఉద్యోగానికి అర్హత సాధించారు. తన విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, జీవిత పాఠాలను కూడా బోధించడంలో ఆయన ప్రత్యేకంగా గుర్తింపు పొందారు.సిపిఎం నేతల నివాళి ప్రజల సంతాపంవారి మరణ వార్త తెలిసిన వెంటనే సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, అన్నవరపు సత్యనారాయణ,లిక్కి బాలరాజు, కున్సోత్ ధర్మ, వీర్ల రమేష్ , కాట్రాల తిరుపతిరావు , చప్పిడి వెంకటేశ్వర్లు , కలంగి హరికృష్ణ, ఉగ్గం కోటేశ్వర రావు,చేతుల సుందర్,తదితరులు ఘన నివాళులర్పించారు. గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొని, వారి సేవలను స్మరించుకున్నారు.ఆయన పిల్లలు అమెరికాలో ఉండటంతో, వారి రాక కోసం వేచి చూసి గురువారం నాడు ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.విద్య కోసం నిత్యం నడిచిన జీవితం విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిగావిద్యార్థుల మనసుల్లో ఆయన మార్గనిర్దేశం శాశ్వతంగా నిలిచిపోతుంది. అయన మరణం విద్యారంగానికి అపూర్వ లోటుగా పేర్కొంటూ, సహచర అధ్యాపకులు, మిత్రులు, గ్రామ ప్రజలు కన్నీటి నివాళు లర్పించారు.

## ఉపాధ్యాయుడు తాటి సురేష్ కు షష్టిపూర్తి

- పీ ఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలలో షష్టిపూర్తి కార్యక్రమం



మనప్రగతి న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాపర్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాత నగర్ మండల కేంద్రంలోని సీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో షష్టిపూర్తి కార్యక్రమాన్ని నిర్వహించుకున్న ఉపాధ్యాయుడు తాటి సురేష్ కుమార్ తన 60వ పుట్టినరోజు కార్యక్రమాన్ని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పూర్ణమ్మ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల స్కూల్ సిబ్బంది మధ్యలో ఘనంగా నిర్వహించుకున్నారు సురేష్ కుమార్ ఉపాధ్యాయుడు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ పిల్లలు పెద్దలు అందరూ దీవిస్తూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో నిండు నూరేళ్ల జీవితాన్ని సంతోషంగా గడపాలని కోరుకున్నారు.

మన ప్రగతి

శుక్రవారం 18 జూలై 2025

## సింగరేణి డైరెక్టర్ ( పా ) గౌతమ్ పోట్రు ( ఐ.ఏ.ఎస్ ) ని మర్యాదపూర్వకంగా కలిసిన సత్తుపల్లి ఐఎన్టీయూసీ బృందం...



మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.

ఇటీవల సింగరేణి సంస్థలో డైరెక్టర్ ( పర్సనల్ , అడ్మినిస్ట్రేషన్ , వెల్ఫేర్ ) గా నియమింపబడి మొదటిసారి సత్తుపల్లి విచ్చేసిన గౌతమ్ పోట్రు , ఐ.ఏ.ఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ( ఐఎన్టీయూసీ ) సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ మరియు ఐఎన్టీయూసీ బృందం పూల బొకేతో స్వాగతించి శుభాకాంక్షలు తెలియపరచి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం సాధించుటకు ఐఎన్టీయూసీ యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణిలోనే సత్తుపల్లి నుండి అత్యధికంగా సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా జరుగుతుందని ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి సత్తుపల్లిలో జనరల్ మేనేజర్ నియామకం చేపట్టాలని , జనరల్ మేనేజర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని , ఉద్యోగుల కోసం ఏర్పాటుచేసిన పి.వి.ఎన్ కాలనీలో మౌలిక వసతులు మెరుగుపరచాలని ముఖ్యంగా కమ్యూనిటీ హాల్ , స్విమ్మింగ్ పూల్ , ఓపెన్ జిమ్ మరియు భద్రతా నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు , పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామారావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) నాయకులు కిషన్ రావు , రఫీ , రషీద్ , నాగేందర్ , శ్రీనివాసరావు , శ్రీధర్ , మోసిన్ ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## వెదిరే రామచంద్రారెడ్డి జయంతి కార్యక్రమం



మన ప్రగతి న్యూస్/ భూదాన్ పోచంపల్లి:

నాడు మహాత్మా గాంధీ ప్రియ శిష్యుడైన ఆచార్య వినోబా భావే కు 100 ఎకరాల భూమి దానం ఇచ్చి భూదానోద్యమానికి నాంది పలికిన వెదిరే రామచంద్ర రెడ్డి 12 8 వ జయంతి కార్యక్రమాన్ని గురువారం నాడు ఇక్కడ నిర్వహింపచేశారు. ఈ సం దర్భంగా స్థానిక వినోబా ఆశ్రమంలో కేక్ కోసి , రామచంద్ర రెడ్డి చిత్రపటానికి, ప్రక్క నగల గ్రామీణ పర్యాటక కేంద్రంలో ఉన్న రామచంద్ర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, నివా ళులర్పించారు. ఈ కార్య క్రమంలో అఖిలభారత సర్వోదయ మండలి అధ్యక్షుడు వెదిరే అరవిందరెడ్డి, రాష్ట్ర శాఖ అధ్యక్షుడు టి.కృష్ణ గౌడ్ ,రామచంద్ర రెడ్డి కుమారుడు సాగర్ రెడ్డి, స్థానిక నాలుగో వార్డ్ తాజా -మాజీ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ తో పాటు ఈ. అంజయ్య, చేరాల నరసింహ, కుక్క కుమార్, వీ .రాజు ,ఎడ్ల లింగ స్వామి, తది తరులు పాల్గొన్నారు. అనంతరం ప్రధాన రహదారి వద్ద రామచంద్ర రెడ్డి మరో విగ్ర హ ఏర్పాటు స్థలం వద్ద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే




మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే నంబర్ 1 నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం లో కాప్రా డీసీ జగన్ అధ్యక్షతన బోనాల పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అందరూ తమ డివిజన్ల లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాచారంమల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ఏసిపిలు చక్రపాణి, వెంకట్ రెడ్డి, ఇన్స్పెక్టర్ లు భాస్కర్ రెడ్డి, సైదులు, జిహెచ్ఎంసి ఈఈ నాగేందర్, వాటర్ వర్క్స్ ఎండీ సంతోష్ అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్లే కార్డ్లతో భారీ ప్రదర్శన






• అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

మన ప్రగతి న్యూస్/ ఖమ్మం టౌన్:

ఖమ్మం మయూరి సెంటర్ అమరవీరుల స్థూపం దగ్గర నుండి తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనను ప్లే కార్డ్లతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నినాదాలు చేసుకుంటూ జడ్పీ సెంటర్ వరకు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా టియుజెఏసీ(%ఖజీూజ%) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా, బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం తొలి దశ ఉద్యమంలో 369 మంది తుపాకీ తోటలకు బలి అయినారు, మలిదశలో 1200 మంది ఆత్మబలి దానాలు చేసుకున్నారు, శరీరకంగా, వృత్తిరీత్యా ఆర్థిక పరంగా అన్ని రకాలుగా నష్టపోయారని. ఇప్పటి ప్రభుత్వమైనా ఉద్యమకారులకు అన్ని రకాలుగా సహకరిస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు. 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలన ఉద్యమకారుల ఆశలను వమ్ము చేసింది. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకొని వస్తే ఆనాటి నుండి హామీలు అమలు చేస్తారని శ్రీమతి సోనియమ్మ రుణం తీర్చుకోవాలని కొండంత ఆశతో ఎదురుచూస్తున్నాము. కానీ మీరు ఫ్యూచర్ సిటీ, మూసి సుందరీ కరణ, రీజినల్ రింగ్ రోడ్,అందాల పోటీలంటూ వేల కోట్లు కేటాయిస్తున్నారు. సంవత్సరాల తరబడి నిత్యం రోడ్లమీదకి ఎక్కి ఉద్యమాలు చేసి, ఒంటిమీద పెట్రోల్ పోసుకొని,నిప్పంటించుకొని,ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు కొంతైనా న్యాయం చేశారా? కెసిఆర్ కుటుంబం అవసరంలేని, ఉపయోగం లేని ప్రాజెక్టు పేరుతో కమిషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఉద్యమాకారులను విస్మరించారు. మీరు ఆ బాటలోనే నడవద్దని,తక్షణమే ఉద్యమకారులకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఈ క్రింది డిమాండ్లను నెరవేర్చాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా ఉద్యమకారుల తరపున కోరారు, మీరు మేనిఫెస్టోలో పెట్టిన డిమాండ్ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలి, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలి, తెలంగాణ ఉద్యమకారులకు ప్రతినెల 30 వేల రూపాయలు పెన్షన్,ఉచిత బస్సు పాసులు మరియు హెల్త్ కార్డులు, ప్రభుత్వ పథకాలలో మరియు ఉద్యోగాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి, తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా పనిచేసిన కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబల రామారావు, జిల్లా అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ, అంగిడి బిక్షం, ఎస్.కె ఫక్రుద్దీన్,తునికి పాటి చారి,వి. రాజేష్ నాయక్, వడ్డబోయిన వెంకటేశ్వర్లు,బొడ్డు నాగేశ్వరరావు,మేరీ, ఎడవెల్లి శ్రీను నాగయ్య పాల్గొన్నారు.

# పెట్రోలియం ట్యాంకర్ల డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

• సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్




మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

చర్లపల్లి బీపీసీఎల్ యూనిట్ లో డ్రైవర్లు, హెల్పర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో యూనియన్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. డ్రైవర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక రవాణా కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హిట్ అండ్ రన్ కేసుల్లో న్యాయం జరగాలని, కనీస వేతనం రూ.26,000, నైపుణ్య కార్మికులకు రూ.36,000 చెల్లించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, హెల్త్ పాలసీ, ప్రమాద భీమా, విద్యా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. డ్రైవర్లపై భారీ జరిమానాలు, శిక్షలు అన్యాయమని, మోటారు వాహనాల చట్టాన్ని న్యాయంగా అమలు చేయాలని అన్నారు. జూలై 9 కార్మిక సమ్మె విజయవంతమైందని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం ఏర్పాటు అభినందనీయం...మేడ్చల్ జిల్లా అధ్యక్షుడుఎర్ర అశోక్ బీపీసీఎల్ డ్రైవర్లు, హెల్పర్లు సీఐటీయూ యూనియన్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం. ఐక్యంగా పోరాడితేనే హక్కులు సాధ్యం అవుతాయని అన్నారు. ఐక్యతే మార్గం.. మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్ ఒక్కడొక్కడిగా కాకుండా ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అవసరమైతే ఐక్య ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జీఓ 282 రద్దు చేయాలి జి. శ్రీనివాసులు, కార్యనిర్వాహక అధ్యక్షుడు12 గంటల పనివిధానం అన్యాయం. 8 గంటల పని విధానాన్ని పాటించాలి. జీవో 282ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సభకు తెలంగాణ పెట్రోల్ లియం చర్లపల్లి యూనిట్ అధ్యక్షుడు పి.గణేష్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ జిల్లా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్. బాధ్యుడు బంగారు నర్సింగరావు, చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బివి. సత్యనారాయణ, డంపింగ్ యార్డ్ హెచ్ ఐ ఎం ఎస్ డబ్ల్యూ యూనియన్ ప్రధాన కార్యదర్శి రమేష్, చర్లపల్లి బీపీసీఎల్ యూనిట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులు షరీఫ్, మల్లేష్ , సంయుక్త కార్యదర్శులు ఆంజనేయులు నాగస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి రాజిరెడ్డి, కోశాధికారి చెన్నకేశవులు, సభ్యులు మహేష్, రాజారెడ్డి, ఖాజ, కుమారస్వామి, నాగరాజు, గంగాధర్ పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## బాలవికాసం సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

• పరిసరాల పరిశుభ్రత పాటించాలి



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

ఆధునిక జీవనశైలి వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజలు ఎంతో ప్రీతికరంగా తిని జంక్ ఫుడ్, నూనెలో తీసిన పదార్థాలు ఒకసారి వాడిన నూనెను పదేపదే వాడడం వల్ల ప్రాణాంతకమైన జీర్ణకోశ వ్యాధులు, క్యాన్సర్ గుండె జబ్బులు వస్తున్నాయని జమ్మికుంట శ్రీ కార్తికేయ ఆసుపత్రి వైద్యులు ముక్కా శరత్ బాబు ముక్కా మౌనికలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో శ్రీ కార్తికేయ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహారంతోనే వ్యవహారం అని ప్రజలు ఆ విషయంలో ఏది పడితే అది తినకుండా ఆచితూచి తినాలని వారు కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిరిసేడు గ్రామ యువ నాయకుడు జవ్వాజి కుమార్ మాట్లాడుతూ ఈరోజుల్లో వైద్యం చాలా ఖరీదుతో కూడుకున్న వ్యవహారంగా మారిందని రోగాలు వచ్చిన తర్వాత బాధపడే కంటే అవి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యగా సూచి శుభ్రత పాటించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ సాత్వికాహారం పట్ల మక్కువ చూపాలని మహిళలు చైతన్యవంతులైతేనే కుటుంబాలు బాగుపడతాయని తద్వారా ఆరోగ్యకరమైన సమాజం ఆవిర్భవిస్తుందని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సంస్థ కోఆర్డినేటర్ స్వాతి, శ్రీ కార్తికేయ హాస్పిటల్ స్టాఫ్ ఐత రమేష్, రాము, అలేఖ్య, శృతి మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేద ప్రజలకు న్యాయం. కడియం శ్రీహరి



మన ప్రగతి న్యూస్/లింగాల గణపురం.

లింగాల గణపురం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కడియం శ్రీహరి హాజరయ్యారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ లింగాల గణపురం మండలానికి సంబంధించిన 14 మంది కి ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 7 లక్షల 98 వేల 250 రూపాయల విలువగల చెక్కులని పంపిణీ చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల కల సహకారం అయిందని అన్నారు. మండలంలో 688 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని ఇంకా కొత్త రేషన్ కార్డు రానివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని దేశంలోనే ఇక్కడ లేని విధంగా ఉచిత సన్న బియ్యం పంపిణీ ఒక చరిత్ర అని కొనియాడారు. ప్రతిపక్షాలు కావాలని ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు చేతకానివారు చేయలేనివారు చాలా మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన రికార్డు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ది అని అన్నారు. త్వరలోనే నూత న పెన్షన్లు కూడా మంజూరు కాబోతున్నాయని వెల్లడించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో మునుపెన్నడు లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తుందని మహిళలకు శ్రీ బస్ సౌకర్యం 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు 500 గ్యాస్ సబ్సిడీ కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను అందించినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డి ఎస్ ఓ ఇతర అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మన ప్రగతి
శుక్రవారం 18 జూలై 2025

# బీబీనగర్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం
# రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నాము

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు




మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి
బీబీనగర్ మండల కేంద్రంలో ఈనెల 23,24 తేదీలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు తెలిపారు.గురువారం రోజున బీబీనగర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయకుండా,దాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.ఈరోజు అన్ని పత్రికలలో ప్రధానంగా వచ్చిన వార్త ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలను రెండుసార్లు ఫోటో తీసి ఆన్లైన్లో పంపితేనే కూలీలకు డబ్బులు ఇస్తామని చెప్పడం చాలా దారుణమని అన్నారు.అనేక ప్రాంతాలలో సిగ్నల్ రాక ఇబ్బందులు ఉన్నాయని,మరి అలాంటి పరిస్థితులలో కూలీల పరిస్థితి ఏమి కావాలని ప్రశ్నించారు.చట్టంలో ఉన్న ప్రకారం పని చేసిన వారికి వారం వారం డబ్బులు ఇవ్వాలని,ఎలాంటి ఆంక్షలు ఉండకూడదని చెప్తుంటే,మోడీ మాత్రం బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ చట్టానికి కొత్త కొత్త జీవోలు తెచ్చి,ఉపాధి హామీకి తూట్లు పొడుస్తున్నాడని విమర్శించారు.ఉపాధి రక్షణ కోసం తీసుకోబోయే కార్యక్రమం గురించి సమావేశంలో చర్చించబోతున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 71 కేంద్రాల్లో ఇల్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని లక్ష మందికి పైగా జీవిస్తున్నారని,వారందరికీ ఇంటి స్థలం పట్టాయి ఇచ్చి,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి,ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం గుర్తించిన మిగులు భూములు లక్షకు పైగా ఎకరాలు ఉన్నాయని,వాటన్నింటినీ భూమి లేని పేదలకు పంపిణీ చేయాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత చట్టాన్ని అమలు చేసి,ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపర్చి రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులను అందించాలని సూచించారు.పెరుగుతున్న ధరలు కనుగుణంగా వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేసి రోజు కూలీ 800కు పైగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర కమిటీ సమావేశాల్లో ఉపాధి హామీ,ఇండ్ల స్థలాలు,ప్రభుత్వ మిగులు భూములు,ప్రజా పంపిణీ వ్యవస్థ గురించి చర్చించి ఉద్యమాలను రూపొందిస్తామని తెలియజేశారు.ఈ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులతోపాటు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పాల్గొంటున్నారని తెలియజేశారు.ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ,తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎస్ సి హాస్టల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు



మన ప్రగతి న్యూస్/నాగార్జున సాగర్
నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న హిల్ కాలనీలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహ విద్యార్థులకు గురువారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. నాగార్జునసాగర్ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం మలేరియా, డెంగ్యూ జ్వరాలపై, అవి రావడానికి కారణమైన దోమల నిర్మూలన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.పరిసరాల పరి శుభ్రత లో భాగంగా చేతులు శుభ్రపరచుకునే విధానాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు.వసతి గృహం పరిసర ప్రాంతాలు నివాస గదులను దోమలు పెరగకుండా పరిశుభ్రత పాటిస్తూ నివారణ చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో యుఎఫ్ డబ్ల్యు సి వైద్య సిబ్బంది లింగయ్య తిరుమల చారి గంగా బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



మన ప్రగతి న్యూస్/లింగాల గణపురం.
లింగాల గణపురం మండలం జీడికల్ నుండి జనగామ వరకు 8 కోట్లతో నిర్మించనున్న బీటి రోడ్డుకు మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఇంతకుముందు జీడికల్ శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం అందజేశారు. అలాగే అశ్వరావు పల్లి కుడి ప్రధాన కాలువలోని 20 ఎల్ కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే నవంబర్ లో జరిగే శ్రీరామనవమి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వరకు జనగామ నుండి జీడికల్ వరకు బిటి రోడ్డు పూర్తి చేసి రాములవారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించుకుందామని తెలిపారు. మూడు నెలల్లో రోడ్డు పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ అధికారులకు సూచించారు. అశ్వరావు పల్లి కుడికాలు ద్వారా రానున్న పది రోజులలో సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. జీడికల్ గ్రామానికి 30 లక్షల సిసి రోడ్లు ఎస్సీ కాలనీలో 40 సీసీ రోడ్లు మంజూరు ఇచ్చానని అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేసుకుందామని ఎంపీ నిధులతో దేవాలయం వద్ద సిసి రోడ్డు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. రానున్న రోజులలో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఆలయ పాలకమండలి సభ్యులు జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు శివకుమార్ పిఏసిఎస్ చైర్మన్లు మల్క శ్రీశైలం బుషిగంపల ఉపేందర్ దేవస్థాన కమిటీ అధ్యక్షులు ఏలే మూర్తి మంద శ్రీధర్ రెడ్డి కడకంచె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి డివిజన్ లో రోడ్ సేఫ్టీ డ్రైవ్




మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి
జిహెచ్ఎంసి రోడ్ సేఫ్టీ డ్రైవ్ ని చర్లపల్లి డివిజన్ లో గురువారం ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ పాల్గొన్నారు. పాత హెూల్స్ ని (రోడ్ల పైన గుంటలుగా మారిన) రోడ్లని స్పెషల్ టీం ను ఏర్పాటు చేస్తూ డివిజన్లోని అన్ని రోడ్లను సిమెంట్ కాంక్రీట్ తో ప్యాచ్ వర్క్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పాండు ప్రధాన కార్యదర్శి అశోక్, గోపాల్ యాదవ్, జగన్ మోహన్ రెడ్డి, వెంకట్, రవీందర్ అధికారులు కాలని వాసులు పాల్గొన్నారు.

## లింగాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా డి.వి.ఆర్



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్:
సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదేశాల మేరకు కల్లూరు మండలం లింగాల గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది . సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యం బాబు, తక్కెళ్ళ పార్టీ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా దేవరపల్లి వెంకటేశ్వరరావు(అబ్బాయిగారు), ఉపాధ్యక్షులుగా మేకల సురేష్ ,కార్యదర్శిగా బాడిశ భాస్కర్ రావు, సహాయ కార్యదర్శిగా నల్లగట్ల కరుణాకర్ రావు, 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించినటువంటి ఎమ్మెల్యే రాగమయి,రాష్ట్ర నాయకులు దయానంద్, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. లింగాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శక్తివంశం లేకుండా కృషి చేస్తామని, కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యంలో ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవరపల్లి మంగపతి, మద్దినేని లోకేష్, మట్టూరి రామారావు, సేవ మోహన్ రావు, దేవరపల్లి శ్రీను, మద్దినేని గోపాలరావు, మట్టూరి వెంకట్రావు, తాళ్ల వెంకటేశ్వరరావు, మునిగంటి బాబు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ యూసుఫ్ కూతురి ని పరామర్శించిన టిజెయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి
రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన ఎ బి న్యూస్ స్టాఫ్ రిపోర్టర్,తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయు) జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.యూసుఫ్ కుమార్తె సనా అంజుమ్ కు ఇటీవల అపెండెక్స్ ఆపరేషన్ జరిగింది.విషయం తెలుసుకున్న తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ బాబా గురువారం రోజున ఆయన స్వగృహనికి వెళ్లి,పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో టిజెయు రాజపేట మండల ఉపాధ్యక్షుడు పెంట సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి తిరుణహరి నరేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ నబి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ ఔదార్యం



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్:
కల్లూరు మున్సిపాలిటీ పరిధి కప్పల బంధం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ జిల్లెల్ల భాస్కర్ రెడ్డి గ్రామంలో ప్రధాన రహదారి లో గుంతలు ఏర్పడి, వర్షం వల్ల నీళ్ళు నిల్వ ఉండి రవాణాకు,వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉండటం గమనించి తనవంతుగా సుమారు 5వేలా రూపాయలతో 10 ట్రిప్పుల మొరంను తోలించి గుంతలు పూడ్చి గ్రామస్తులు చేత శభాష్ అనిపించుకున్నారు. నా ఇల్లు నా కుటుంబం అనుకునే ఈ రోజుల్లో కూడా తనకున్న దాంట్లో ఊరు కోసం ఖర్చు చేయడం అతని ఔదార్యానికి నిదర్శనం.గ్రామంలో ఉన్న గుంతలు సొంత డబ్బులతో మట్టి తోలించి పూడ్చిన భాస్కర్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

## తెలంగాణ స్టేట్ ఫుడ్ కార్పొరేషన్ చైర్పర్సన్ ను కలిసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



మన ప్రగతి న్యూస్/వనపర్తి/ఆత్మకూర్
తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ గురువారం రోజు స్థానిక హైదరాబాదులోని హాఖ భవన్లో చార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకల కలిసి వారిని సన్మానించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా నియమితులైన రామచంద్రరావుని రాష్ట్ర బిజెపి కార్యాలయంలో పుష్పగుచ్చమిచ్చి వారిని శాలువాతో సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కంబలాపురం రాము, ప్రసన్న బాలరాం రెడ్డి, కర్నే స్వామి, కనకరాజు కౌన్సిల్ సభ్యులు మల్లేష్, రాజశేఖర్ రెడ్డి,అజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మోనికా పాట కోసం బాగా కష్టపడ్డా: పూజాహెగ్డే

రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం వర్క్ చేశారు నటి పూజా హెగ్డే. మోనికా బెల్లూచి అంటూ సాగే ఈ పాట ప్రస్తుతం ఇంటర్నెట్ను షేక్ చేస్తోంది. పూజాహెగ్డే, సౌబిన్ షాహిర్ డ్యాన్స్కు సినీప్రియులు ఫిదా అయ్యారు. ఈ పాటకు వస్తోన్న ఆదరణను ఉద్దేశించి తాజాగా పూజాహెగ్డే ఆసక్తికర పోస్ట్ పెట్టారు. దీనిని ఆదరించిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. కాలు బెణికినప్పటికీ పాట కోసం వర్క్ చేసినట్లు- ఆమె చెప్పారు. మోనికాపై మీరు చూపిస్తోన్న ప్రేమాభిమానానికి ధన్యవాదాలు. నా కెరీర్లో ఎంతగానో శ్రమించిన పాట ఇది. విపరీతమైన వేడి, ఎండ, దుమ్ము. కాలు బెణికిన తర్వాత నేను చేసిన తొలి సాంగ్ అయినప్పటికీ ఇవేమీ స్క్రీన్పై కనిపించకుండా కేవలం గ్లామరస్గా ప్రేక్షకులను అలరించేందుకు శ్రమించా. మోనికా కోసం నా బెస్ట్ ఇచ్చా. థియేటర్లలో చూసినప్పుడు ఇది తప్పకుండా అద్భుతంగా ఉంటుంది. నేను మీకు మాటిస్తున్నా. మీరంతా డ్యాన్స్ చేస్తారు. ఈ టాస్క్లో నాకు సపోర్ట్గా నిలిచిన డ్యాన్సర్లకు థాంక్యూ అని ఆమె చెప్పుకొచ్చారు. అంతేకాకుండా మహాశివరాత్రి నాడు ఈ పాట షూట్ చేసినట్లు- ఆమె చెప్పారు.

Printed published and owned by medaraboina srinivas Gangaputra street, Nersampet, Dist:Warangal, Telangana -506132. Phone 8341423389. Mail id: manapragathinews@gmail.com.rni, TEL.TEL/2014/56375

## హెచ్ఎండిఏ నిధులతో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభోత్సవం



మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

బీబీనగర్ పట్టణంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన 3.20 కోట్ల హెచ్ఎండిఏ నిధులతో సిసి రోడ్లు మరియు అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన బీబీనగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ పెద్దలు మరియు గ్రామ పెద్దలు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పంజాల రామాంజనేయులు గౌడ్,మాజీ ఎంపీపీ లక్ష్మయ్య,మాజీ ఎంపిటిసిలు గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీటీ.అక్బర్,పిఎసిఎస్ డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచ్ దస్తగిరి,మాజీ వార్డు సభ్యులు బెండ ప్రవీణ్,సామల వేణు,రోడ్డ శ్రీనివాస్,నెల్లుట్ల శ్రీశైలం,మంగ లింగేష్,గోరుగంటి నరేష్,టంటం రఘు,బీబీనగర్ పట్టణ మాజీ ప్రజా ప్రతినిధులు,పట్టణ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ పెద్దలు,నాయకులు కార్యకర్తలు,వివిధ పార్టీల పెద్దలు,నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి నియోజకవర్గ పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్

- వైద్యానికి ఎల్ ఓ సి రూ 4 లక్షల ఆర్థిక సహాయం అందించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్



మన ప్రగతి న్యూస్ /ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండల కృష్ణాజివాడి గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మి కి అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యులు వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న లక్ష్మి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 4,00,000 రూపాయల ఎల్ఓసి ఇవ్వడం జరిగింది.

## సింగూరు జలాలతో టేక్మాల్ మండల ప్రజల కలలను నెరవేరుస్తున్న మంత్రి దామోదర

- టేక్మాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మరమేష్



మన ప్రగతి న్యూస్/ టేక్మాల్

టేక్మాల్ మండలానికి సింగూర్ సాగు అందిచేందుకుగాను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నిధులను మంజూరు చేయించి ఇచ్చినమాట నిలబెట్టుకున్నారని టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడుతూ. గురువారం టేక్మాల్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గ అభివృద్దే తన ద్వేయంగా ముందుకు సాగుతున్నారని టేక్మాల్ మండలం లో ఉన్న రైతులు నీళ్ల కోసం ఇబ్బంది పడకుండా ప్రతి రైతు సంతోషంగా ఉండాలని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్, వట్పల్లి మండలాల రైతులకు సింగూరు జలాలను అందించేందుకుగాను మంత్రివర్గంతో ఆమోదం తెలిపరన్నారు. సింగూర్ జలాలతో టేక్మాల్ మండల రైతుల కళ సాకారం కానుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. 82.00 నుండి కి.మీ. 109.50 వరకు బ్రాంచ్ కాలువ, మట్టి తవ్వకం, కట్ట నిర్మాణం, కెనాల్ లైనింగ్, పంప్ హౌస్ నిర్మాణం, సింగూర్ జలాశయానికి నీటిని సరఫరా చేయడానికి ప్రెజర్ మెయిన్లు, 39,000 ఎకరాలకు సాగునీరు ఆయకట్టు కోసం కాలువ నెట్వర్క్ వ్యవస్థను అభివృద్ధి చేయడం కోసం సర్వేను ప్రస్తుత ఏజెన్సీకి అప్పగించినట్లు చెప్పారు. శ్రీ సాయి గణేష్ అసోసియేట్స్ రూ.108.50 లక్షల మొత్తానికి పరిపాలనా ఆమోదంతో ఉత్తర్వులు జరీ చేశారన్నారు. పెద్దరెడ్డిపేట బ్లాక్ లెవల్ సర్వే నిర్వహించడం ద్వారా ఆందోల్. వట్పల్లి, రేగోడ్, అల్లాదుర్గం, టేక్మాల్, మండలాల్లోని 40,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడానికి వివరణాత్మక సర్వే నిర్వహించడం కోసం ప్రభుత్వం రూ.110.50 లక్షల ప్రస్తుత ఏజెన్సీకి (రూ. 1210.11 లక్షల ఒప్పందంతో అప్పగిచ్చిందన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు మల్లారెడ్డి, సత్యనారాయణ, సంగమేశ్వర్ గౌడ్ ,మజార్ , మహేష్ రెడ్డి, బిక్షపతి, నారాయణ, భూమ రెడ్డి, శ్రీధర చారి, పులి సత్యం, భక్తుల కిషోర్ యుసుఫ్, బిక్షపతి, నారాయణ, దశరథ్, సక్రునాయక్, మల్లేశం, నారాయణ, పట్నం రాజు,సాయి శేషు, పలువురు కాంగ్రెస్ నాయకులు తోపాటు తదితరులు పాల్గొన్నారు

# రైతు రుణమాఫీ దీక్ష కరపత్రాలు

- షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి



మనప్రగతి న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాపర్

సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవి రాథోడ్ రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్ పాల్గొన్నారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ జులై 25 న కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌక్ పాల్వంచ లో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే రైతు రుణమాఫీ దీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చి నేడు మాఫీ చేయకుండా ప్రజలను మోసం చేయడం అన్యాయం అవుతుందని అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన తర్వాత రైతులను విస్మరించటం విశ్వాస ఘాతకమే అవుతుందని అన్నారు, దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు నేడు పుట్టెడు కష్టాలతో ఆర్థిక భారంతో నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు అయినా ప్రభుత్వం ఎలాంటి కనికరం చూపించకపోవడం బాధాకరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికల ముందు రైతులకు అనేక రకాల హామీలతో వరాల వర్షం కురిపించింది రైతు రుణమాఫీ విషయంలో అమలు జరిగాయా అంటే నేతి బీరకాయలో నెయ్యి చందంగా తయారైందని ఈ క్రమంలోనే అప్పులు తీరక గిట్టుబాటు ధర రాక ప్రభుత్వం నుంచి అందే రుణమాఫీ,అందక రాష్ట్రంలో రైతులు బలవంతంగా ఆత్మహత్యలకు పాల్పడుతూ ప్రాణాలు కోల్పోతున్న విషాద సంఘటనలు నిత్యం చూస్తూనే ఉన్నాం అయినా ప్రభుత్వ అధికారుల లో ప్రజా ప్రతినిధులైన మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలలో ఎలాంటి చలనం లేకపోవడం దురదృష్టకరం, హామీలు ఇవ్వడమే కాదు పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలని ప్రభుత్వానికి హెచ్చరించారు షరతులు లేకుండా రాష్ట్ర రైతులకు రుణమాఫీ చేయాలని లేనిపక్షంలో రైతు రుణమాఫీ దీక్ష తర్వాత సేవాలాల్ సేన ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమ కార్యచరణలు తీసుకుంటామని ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి భానోత్ నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరపల లాలు నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్, హతిరం నాయక్, లావుడియా రమేష్ నాయక్, బోడ రవి నాయక్, లావుడియా చరణ్ నాయక్, మరియు పాల్గొన్నారు

## జొన్న రైతుల బకాయిలు 52 కోట్లు వెంటనే చెల్లించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
- మార్కుఫెడ్ అధికారికి వినతి పత్రం



మనప్రగతి న్యూస్/సంగారెడ్డి:

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జొన్న రైతులకు బకాయిలు ఉన్న 52 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేసి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా మార్కుఫెడ్ అధికారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జొన్న రైతులు డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.85వేల ఎకరాలలో 25 వేల మెట్రిక్ టన్నుల జొన్న దిగుబడి అయిందని అన్నారు.రైతులు గత నాలుగైదు నెలలుగా మార్కె ఫెడ్ కు జొన్నలు అమ్మిన నేటికీ డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నరు.వ్యవసాయ పెట్టుబడులకు డబ్బులు లేక అవస్థలు పడుతున్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 6527 మంది రైతులకు రావాల్సిన 52 కోట్ల రూ. లు తక్షణమే డబ్బులను ప్రభుత్వ%శీ% చెల్లించాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని రైతులకు ఇప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, రైతులు రవి, అంజయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.


## ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట బిజెపి నాయకులు నాగపురి విజయ్ గౌడ్,గుర్రం పరుశురాం గౌడ్ ఇటీవల ఏసిపి గా బాధ్యతలు స్వీకరించిన పింగిలి ప్రశాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ని శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. శాంతిభద్రతలను కాపాడటంలో ప్రశాంత్ రెడ్డికి మంచి పేరు ఉందని, అలాగే భవిష్యత్ లో మరింత పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు.

## వేలాడుతున్న విద్యుత్ తీగలు



మన ప్రగతి న్యూస్ ఏన్కూర్:

ఏన్కూర్ మండలం ఆరికాయలపాడు గ్రామంలోని పంచాయతీ కార్యాలయం సమీపంలో విద్యుత్ తీగలు నేలను తాకేలా ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. సమస్యను పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానిక ప్రజలు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

## హజ్రత్ సయ్యద్ షా సాహెబ్ దర్గా ఉర్సు ఉత్సవాల పాల్గొన్న మంత్రి వాకిటి



మన ప్రగతి న్యూస్ వనపర్తి/ఆత్మకూర్

వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని హజ్రత్ సయ్యద్ సాహెబ్ దర్గా ఉర్సు ఉత్సవాలలో గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పారిశ్రామిక క్రీడా యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి దర్శించుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మక్తల్ నియోజకవర్గం అభివృద్ధిపై ఆ అల్లా యొక్క దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు




మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

భువనగిరి:-ఏళ్ల తరబడిగా పనిచేస్తున్న మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.గురువారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో ఉన్న మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల సిఐటియు సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ మున్సిపల్ పట్టణాల్లో అపరిశుభ్రంగా ఉన్న పట్టణాలను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూన్న మున్సిపల్ కాంటాక్ట్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదని ఏళ్ల తరబడిగా తరబడిగా పనిచేస్తున్న మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయకుండా,కాంటాక్ట్ విధానం అమలు చేస్తూ కార్మికుల శ్రమకు తగ్గ వేతనం చెల్లించకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నదని,కార్మిక చట్టాలు కూడా అమలు చేయడం లేదని,ఎన్నో ఆశలతో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలని,పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు చెల్లించాలని,స్థానికంగా ఉన్న అధికారులు వేధింపులు ఆపాలని,బకాయిగా ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని,ప్రతి నెల వేతనాలు చెల్లించాలన,బకాయిగా ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, సబ్బులు,నూనెలు, పనిముట్లు సకాలంలో ఇవ్వాలని,పెండింగ్ లో ఉన్న పీఎఫ్,ఈఎస్ఐ సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామచందర్, వెంకటేశం,ఐలయ్య, రవి,శాంతి, కుమార్, రాణి, లక్ష్మీ, శాంతమ్మ, వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ లో అదనపు పి టి ఆర్ ప్రారంభం.



మన ప్రగతి న్యూస్/నర్మెట్ట.

మండల కేంద్రంలోని హనుమంతపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని వ్యవసాయ రైతులకు విద్యుత్ సరఫరా లో ఓల్టేజ్ సమస్యలు ఏర్పడకూడదని గురువారం డి ఈ లక్ష్మీనారాయణ అదనపు పి.టి.ఆర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ అనిల్ కుమార్, నర్మెట్ట ఏఈ సుధాకర్, టి ఆర్ ఈ ఏ ఈ కుమార్, ఎస్ ఎల్ ఐ రాజయ్య ,లైన్ ఇన్స్పెక్టర్ బాలు,ఏ ఎల్ ఎం లు రాజేందర్,హేమంత్,శ్రీకాంత్, కిషన్,కాంట్రాక్టర్ ఎబినేజర్ తదితరులు పాల్గొన్నారు

# భవిత జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల సంబరాలు



మనప్రగతి న్యూస్ /సదాశివపేట:

బోనాల పండుగను పురస్కరించుకొని స్థానిక సదాశివపేట భవిత జూనియర్ కళాశాలలో గురువారం ఘనంగా బోనాల సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు మాట్లాడుతూ బోనాల పండుగ అనేది తెలంగాణ సంస్కృతికి సూచిక అని,ఈ పండుగ వల్ల విద్యార్థులలో తెలంగాణ సంస్కృతి ఆచారాలను తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అందుకే ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా బోనాల సంబరాలను నిర్వహిస్తున్నాం. అలాగే భవిత కళాశాల నుండి పురవీధుల గుండా దుర్గా భవాని మాతకు బోనాలను సమర్పించుకోవడం,పోతురాజుల విన్యాసాలు,విద్యార్థుల ఆటపాటలతో సంతోషంగా ఈ ఉత్సవాన్ని జరుపుకోవడం అని ఇది మన తెలంగాణ ఆచారమని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి,రాజు, సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరంగం రవి,అధ్యాపకులు, మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# కాసాలలో 12వ వార్డులో ఘనంగా బోనాల పండుగ



**మన ప్రగతి న్యూస్/హత్నూర:**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల 12 వార్డులో గురువారం బోనాల పండగ అంగరంగ వైభోగంగా జరుపుకున్నారు.బోనాల పండుగను పురస్కరించుకొని దేవాలయంలో ఉదయం పూర్ణాభిషేకం పోచమ్మ తల్లి అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో పూలతో అలంకరించి భక్తి శ్రద్ధలతో కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల పండగ సందర్భంగా కాలనీలో అందరూ ఐక్యమత్యంగా ఉంటూ ప్రతి సంవత్సరం బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకుంటారు. మహిళలు బోనాలు ఊరేగింపుగ పోచమ్మ తల్లి ఆలయం వరకు వెళ్లి అక్కడ అమ్మవారికి బోనం సమర్పించి తమ తమ మొక్కులు తీర్చుకునీ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ అమ్మ ఆశీస్సులతో తెలంగాణ రాష్టంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు పిల్లాపాపలతో విరజిల్లాలని పాడి పంటలతో రైతన్నలు చల్లగా ఉండాలని కోరారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పోతరాజు విన్యాసాలతో అంగరంగ వైభవంగా బోనాల పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింలు, వగులగడ్డ శ్రీనివాస్ రెడ్డి, కౌన్యాల వెంకటేశం, సతీష్ యాదవ్,మల్లేష్ యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు ఆశి రెడ్డి, కిష్టారెడ్డి, మధుసూదన్ రెడ్డి, కౌన్యాల సతీష్,, సందీప్ రెడ్డి, సన్నీ పక్క రవి, నాయికోటి ప్రభాకర్, పార్థివ రెడ్డి, నరసింహారెడ్డి, పాతూరు మల్లేశం, సురేష్ రావు, మన్నే మల్లయ్య, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపిన ఎంపీ చామల

మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి



భువనగిరి:–తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,శ్రీధర్ బాబు,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి కొత్త రైల్వే లైన్లు మరియు ఇతర అభివృద్ధి గురించి చర్చించారు.రైల్వేల పూర్తి నిధులతో ఘట్కేసర్ నుండి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ విస్తరణ పనులను ప్రారంభించడానికి 100 కోట్ల తక్షణ ఆమోదంతో 412 కోట్ల రూపాయలు ఆమోదించినందుకు కేంద్ర రైల్వే మంత్రికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తన తరుపున మరియు భువనగిరి పార్లమెంట్ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాం

# ప్రజా ప్రభుత్వం లో మహిళల అభ్యున్నతికి కృషి





మన ప్రగతి న్యూస్/తిమ్మాపూర్:

మహిళలు తమ శక్తి సామర్థ్యాలతో ఎదగాలని ప్రభుత్వం మహిళ సంఘాలకు కృషి చేస్తుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో సాయిరాం గార్డెన్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ శక్తి సంబరాలలో మహిళ సంఘాలు బతకమ్మ,బోనాలు కోలాటాలతో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి దీపం ఇల్లాలు,సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తున్న మహిళా శక్తికి సర్కార్ పెద్దపీట వేసిందన్నారు. మహిళలు ఆర్థికంగా,శక్తివంతంగా ఎదిగేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ, వారికి భరోసా కల్పించడమే సమాజంలో వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే సర్కార్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, ప్రాజెక్టు మేనేజర్లు సుధారాణి,తిరుపతి,వెంకట్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ, నాయకులు రమణారెడ్డి,శ్రీనివాసరావు,రాజేందర్ రెడ్డి, అనిల్ కుమార్,శ్రీనివాస్,లక్ష్మారెడ్డి, మహమ్మద్ సయ్యద్,కమలాకర్, చంద్రమౌళి,ఎల్లారెడ్డి, మహిళాలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ కలిగి పరిశీలనలో ఉండాలి

- .మత్తు పానీయాలకు అలవాటు పడకుండా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలి
- .24 గంటల్లో గంజాయి నిందితుల అరెస్ట్



మన ప్రగతి న్యూస్/ కొత్తగూడ

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో కేసముద్రం మండలం మర్రితండ కు చెందిన వా%శీ%కుడోతు సునీల్ అనే యువకుడు కొత్తగూడ గౌట్ జూనియర్ కాలేజీ లో ద్వితీయ సంవత్సరం పూర్తి చేశారు డిగ్రీ చదువుకోవడం కోసం కొత్తగూడ గౌట్ కాలేజీలో సర్టిఫికెట్లు తీసుకెళ్లడం కోసం రాగా ఉపాధ్యాయులు టైం పెట్టడంతో తిరిగి బస్సు కోసం అంగడి సెంటర్ వద్ద నీలబడగా బండి మీద ఇద్దరు వ్యక్తులు వచ్చి మా నాన్నతో ఫోన్ మాట్లాడాలని కోరగా ఫోన్ ఇవ్వగా ఒక ఫోన్ మాట్లాడకుండా ముందుకు వెళ్లాడు. నువ్వు బండి ఎక్కు నీకు అక్కడ ఇస్తాం మని చేప్పాగా సునీలు బండి ఎక్కడం తో పెగడపల్లి వైపు తీసుకెళ్లారు సునీల్ ను

అడవిలోకి తీసుకెల్లి కొట్టుతుండగా గొర్రెల కాపరి చూడగా వదిలేసి వెళ్లారు కాపరి సాయంతో కొత్తగూడ చేరుకొని కాలేజీ ఉపాధ్యాయునికి సమాచారం ఇవ్వగా సునీల్ తండ్రి కి సమాచారం అందించారు విషయం తెలుసుకున్న తండ్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసి గొర్రెల కాపరిని విచారించగా పెగడపల్లి గ్రామానికి చెందిన మడిపల్లి వినయ్ . నర్సంపేట చంద్రయ పల్లికి చెందిన భోగి రఘు. భానుజీపేట కు చెందిన పెరమండ్ల బాలాజీ ముగ్గురిని నిందితులుగా గుర్తించారు ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పడి గాలింపు చేస్తుండగా పొగళ్లపల్లి క్రాస్ వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండడంతో అనుమానించి అదుపులో తీసుకొనగా విచారించగా నిందితులు వీరే అని నిర్ధారిస్తున్నారు వారి వద్ద నుండి ఒక టు వీలర్ సెల్ఫోన్ బ్యాగు నగదు వంద రూపాయలు స్వాధీన పరుచుకున్నారు

వినయ్ హనుమకొండ పోలీస్ స్టేషన్ లో గంజా కేసులో అరెస్టు కండిషన్ బెయిల్ పై తిరుగుతున్న డు గంజాయి కి అలవాటు పడి ఇలాంటి సంఘటనకు పాల్పడుతున్నారు ముగ్గురు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు సీఐ సూర్య ప్రకాష్ ఎస్సై కుశ కుమార్ లు పాల్గొన్నారు

# ఇల్లందులో జరిగిన ఇందిరా మహిళాశక్తి సంబురాలు

- బహిరంగసభలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి, సీతక్క
- పాల్గొన్నరాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



మన ప్రగతి న్యూస్ / ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఇల్లందు పట్టణంలో గురువారం జరిగిన ఇందిరా మహిళాశక్తి సంబురాల్లో భాగంగా జరిగిన బహిరంగసభలో రాష్ట్ర గృహని ర్మాణ, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూర్య ( సీతక్క ) లతో పాటు రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రులు లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణి, ఇళ్ళ పట్టాల పంపిణి వంటి కార్యక్రమాలు నిర్వహించా రు. అనంతరం బహిరంగసభలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తోపాటు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, అడిషనల్ కలెక్టర్ విద్య చందాన, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయ కులు వై వెంకటేశ్వర్లు, పలువురు అధికారులు, సొసైటీ చైర్మన్లు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ను సందర్శించిన డీఈవో



మన ప్రగతి న్యూస్/శంకరపట్నం:

శంకరపట్నం మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ను గురువారం జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ మొండయ్య సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రిజిస్టర్లను,పరిసరాల ప్రాంతాన్ని, విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. పాఠశాలలో విద్య బోధన కనీస వసతులపై విద్యార్థులను ఆరా తీశారు. పాఠశాల ప్రిన్సిపల్ వి.సరిత జులై 9 నుండి 19 వరకు 166 మంది బాలికలతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని డీఈఓ కు తెలిపారు. ఈ శిక్షణ పై డిఇఓ మాట్లాడుతూ బాలికల భవిష్యత్తుకు మెరుగైన కౌన్సిలర్ ఫీల్డ్ కోఆర్డినేటర్లు పది రోజులపాటు శిక్షణ అందిస్తుందన్నారు. ఈ శిక్షణలో బాలికలు ఆరోగ్యం, పరిశుభ్రత,భద్రత,భవిష్యత్తు లక్ష్యాలపై ఏకగ్రత పెంపొందించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి,కృపారాణి,అంజయ్య, ఎంఈఓ లక్ష్మీనారాయణ, ఫీల్డ్ కోఆర్డినేటర్ పూజిత పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కాంటినెన్సీ వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరూ ఐక్యం కావాలి

- హెచ్ వన్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి. రాజశేఖర్



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం టౌన్ :
తెలంగాణ వైద్య మరియు ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్ వన్( ఎన్ టి యు సి )యూనియన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు బ్రాంచ్ కమిటీని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హెచ్ వన్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొని ఉన్న ఎన్ హెచ్ ఎం మరియు కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కాంటినెన్సీ వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు అనేక రకాలైన సమస్యలు ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కారానికి ఉద్యోగులంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల హెచ్ వన్ యూనియన్ ఎల్లప్పుడూ తోడు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ వి కృష్ణారావు,ప్రధాన కార్యదర్శి ఎన్ సందీప్,వర్కింగ్ ప్రెసిడెంట్ వై సురేష్, వైస్ ప్రెసిడెంట్ నిర్మల జ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డి ధనలక్ష్మి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన...
- మంత్రి పొంగులేటి
- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్
పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి ,సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి గురువారం పెనుబల్లి మండలం, పాత కుప్పెనకుంట్ల గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తుందని అన్నారు.గత పాలకులు అమలు చేసిన మంచి పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.దేశంలో మరెక్కడా లేని విధంగా ఉగాది నుండి తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. 22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఎవ్వరు అధైర్య పడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచి, రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఎన్నో కార్యక్రమాలు అమలుచేసి, అర్హులకు అందజేస్తున్నామని, ఇంకనూ చేయాల్సివుందని, ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, విజ్ఞప్తి మేరకు మంత్రి, సత్తుపల్లి నియోజకవర్గానికి మరో 1500 ఇండ్లు అదనంగా ఇచ్చారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి క్రింద 200 యూనిట్ల ఉచిత కరంట్, క్రొత్త రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ, రైతు ఋణమా, రైతు భీమా, రైతు భరోసా, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఎంతో పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, పెనుబల్లి మండల తహసీల్దార్ నారాయణ మూర్తి, ఎంపిడివో అన్నపూర్ణ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి చిన్నారులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన సిడిపిఓ... మెహర్ ఉన్నిసా...



మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలోని చిన్నారులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ,గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అందజేసే క్రమంలో, అంగన్వాడి వచ్చే చిన్నారులకు ఏకరూప దుస్తులు ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో గురువారం సత్తుపల్లి సిడిపిఓ మెహర్ ఉన్నీసా మండల పరిధిలోని రేగళ్లపాడు గ్రామంలో గల అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. 10మంది బాలురు,10 మంది బాలికలకు ఈ దుస్తులను ఆమె చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న చిన్నారులను అంగన్వాడి సెంటర్లకు పంపించాలని,ప్రభుత్వం అందించే పౌష్టికరమైన ఆహారం తల్లి,పిల్లలు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం బాలింతలకు ప్రతిరోజు ఒక స్పూన్ మునగాకు పొడి అందించాలని తెలపగా, అక్కడ సెంటర్లో మునగాకు పొడి తయారు చేసి గర్భిణీలకు భోజనాన్ని అందజేశారు. మునగాకు పొడిని,దానివల్ల ఉపయోగాలను క్షుణ్ణంగా తెలియజేశారు. ఆమె వెంట సూపర్వైజర్ రజిని,టీచర్ నాగేశ్వరి,ఆయా, చిన్నారులు ఉన్నారు.

# యువ నాయకుడు యాసా కి మంత్రి పొంగులేటి ఆశీస్సులు



మన ప్రగతి న్యూస్: ఖమ్మం జిల్లా స్టాపర్
కల్లూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి వీరాభిమాని యాసా శ్రీకాంత్ తన జన్మదినం సందర్భంగా అశ్వరావుపేట లోని ఆయిల్ ఫామ్ గెస్ట్ హౌస్ నందు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంలో తన అభిమానికి సహచర నాయకులు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి కేక్ కట్ చేయించడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉపేందర్ గౌడ్, బొడ్డు తిరుపతిరావు గౌడ్, గుమ్మడిదల ప్రవీణ్, తమ్మిశెట్టి దుర్గారావు, మండలి సుబ్బారావు కంచపోగు ఉపేంద్ర, కిన్నెర నాగరాజు, ఇజ్జ గాని సాయి, శీలం శ్రీరామ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి..

**దోమల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి..**

**జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్..**



మన ప్రగతి న్యూస్/ నడికూడ:
వర్షాల వలన వచ్చే సీజనల్ వ్యాధు ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ఇంటి పరిసర ప్రాంతా లను శుభ్రంగా ఉంచుకోవాలని దోమల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ అన్నారు. గురువారం డ్రై డే, ఫ్రైడే లో భాగంగా నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమా కాంత్, మండల పంచాయతీ అధికారి రవి, సంబంధిత వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో పర్య టించారు. ఈ సందర్భంగా గ్రామం లో ప్రతి కాలనీ పర్యటిస్తూ.. ఇంటి యాజమానులకు పలు సూచనలు చేశారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి బోండాలు లాంటి వాటిల్లో, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, ఇంటి పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని, దోమల నివారణకు జాగ్రత్తలు తీసుకోవా లని అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీ నీ పరిశీలించి గ్రామం లో విరివిగా మొక్కలు నాటి పచ్చ దనాన్ని పెంపొందించాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచా యతీ కార్యదర్శి భార్గవి, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, తదితరులున్నారు.

# హస్తం అభయంతో...కారు సస్పెండ్

**-బాధితుడికి భరోసా కల్పించిన ఎమ్మెల్యే.**



మన ప్రగతి న్యూస్/మానకొండూరు:
మానకొండూరు మండలం కొండపలక గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్ కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా,బిఆర్ఎస్ పార్టీ అతని సస్పెండ్ చేసినా ఘటన పాఠకులకు విధితమే. గురువారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కొండపలకల గ్రామంలో మొదటి విడతలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్లను త్వర త్వరగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. బిఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసిన బొల్లం శ్రీనివాస్ ఇంటి పనులను పరిశీలించి శ్రీనివాస్ కు భరోసా కల్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా 270 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని తెలిపారు. గత ప్రభుత్వంలో కార్యకర్తలను,నాయకులను పట్టించుకోలేని పార్టీ అర్హులను గుర్తించి ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తే పార్టీ నుండి సస్పెండ్ చేయడం మూర?త్వమని విమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్,వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,నాగిశెట్టి రాజయ్య,నల్లగొండ రాములు,మాడ తిరుపతిరెడ్డి,దూలం వీరస్వామి,కోంద్ర సురేష్,బండి సంపత్,శ్రీనివాస్ రెడ్డ్,పి.మొగిలి,కడారి ప్రభాకర్,ఆర్.శ్రీనివాస్ రెడ్డి,మడుపు ప్రేమ్ కుమార్,ఇర్ఫాన్,రామకృష్ణ,కనకం కుమార్,గొల్లెన కొమురయ్య,సాయిరి దేవయ్య,కె.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్..



మన ప్రగతి న్యూస్/ పరకాల:
భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు ను.. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్. సిరంగి సంతోష్ కుమార్, రాష్ట్ర నాయ కులు దేవునూరి మేఘనాథ్ లు గురు వారం హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# గడ్డి మందు తాగి మహిళా ఆత్మహత్య

**చికిత్స పొందుతూ మృతి.**



మన ప్రగతి న్యూస్/శంకరపట్నం:
శంకరపట్నం మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన వెంగళ పోచమ్మ జీవితంపై విరక్తి చెంది బుధవారం క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యా యత్నం చేసింది.గమనించిన భర్త సారయ్య ఏఎన్ఎం కనకలక్ష్మికి సమాచారం అందించడంతో హుటాహుటిన కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతురాలికి కుమారుడు,కూతురు ఉన్నారు.భర్త సారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

# భూ తగాధ

మన ప్రగతి న్యూస్/వీణవంక
వీణవంక మండలం కిష్టంపేట గ్రామంలో నివసిస్తున్న వావినీల సత్తయ్య ను, అదే గ్రామానికి చెందిన మామిడి రాజయ్య, వ్యవసాయ భూమి విషయంలో గురువారం 9 లకు, వావినీల సత్తయ్యను పారతో పక్కటెముకల పై కొట్టడం జరిగింది.ప్రస్తుతం సత్తయ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు . సత్తయ్య భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ తెలిపారు.

# యువకుడిపై కేసు నమోదు

మన ప్రగతి న్యూస్ /వీణవంక
వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కొలిపాక రాకేష్ తండ్రి సది 30. అదే గ్రామంలో నివసి స్తున్న ,యువతిని ప్రేమిస్తున్నానంటూ వెంటపడి నన్ను శారీరకంగా వాడుకున్నాడు . నన్ను పెళ్లి చేసు కోవాలని రాకేష్ ను కోరగా, పెళ్లికి నిరాకరించాడు అని యువతి ఫిర్యాదు చేయగా , కోలిపాక రాకేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై ఆవుల తిరుపతి అన్నారు .

## ఉప్పల్ సర్కిల్ ఉప కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన గోధుమల రాజు ను సత్కరించిన రాజేష్ ఖన్నా



మన ప్రగతి న్యూస్/ ఉప్పల్

మల్కాజిగిరి సర్కిల్ జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ కు బదిలీ పై వచ్చి ఉప కమిషనర్ గా గోధుమల రాజు గంగపుత్ర బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ ఉప కమిషనర్ గోధుమల రాజు గంగపుత్రకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచు గోధుమల రాజు గంగపుత్ర నిరుపేద సంప్రదాయ మత్యకార కులములో జన్మించి ఈ స్థాయికి ఎదగడం శుభపరిణామన్నారు రాజు గంగపుత్ర రానున్న రోజులలో సామాజిక కార్యక్రమాలతో పాటు వయో వృద్ధులు మరియు ప్రతిభ కలిగిన నిరుపేద గంగపుత్ర విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తూ మరింత ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు.

## నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

• - రాణా ప్రతాప్ రెడ్డి



మన ప్రగతి న్యూస్/ నర్సంపేట

నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం లక్నేపెల్లి నుండి తిమ్మంపేట, మహ్మదాపురం మీదుగా దుగ్గొండికి వెళ్ళడానికి, గిర్నిబావి నుండి నందిగామ వరకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు,మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నా విషయం తెలుసుకొని,ఆ గ్రామాలకు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని నర్సంపేట డిపో మేనేజర్ కి వినతి పత్రం అందచేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా౹౹ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి%ౌ%..ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన అంటూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అని చెప్పి అధికారంలోకి వచ్చి గ్రామాలకు అస్సలు బస్సు సౌకర్యమే కల్పించలేదు, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు మరియు మహిళలకు ఇబ్బంది కలగకుండా అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు..ఈ సమస్య వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం,ప్రజా సమస్యలపైన భారతీయ జనతా పార్టీ తరుపున కొట్లాడుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రా కౌన్సిల్ మెంబర్ వద్దేపల్లి నర్సింహరాములు ,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి , ఓ బి సి మోర్చా రాష్ట్రా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు ,జిల్లా ఎస్సీ మోర్చా కన్వీనర్ కునమ్మల్లా పృథ్వీ ,శీలం సత్యనారాయణ ,కుంభం కోమల్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ,జిల్లా నాయకులు,ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,నియోజకవర్గ నాయకులు,పట్టణ,మండల ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

## పదోన్నతి పొందిన ఏ ఇ రాజేష్ కి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సన్మానం



మన ప్రగతి న్యూస్ /నర్సంపేట

నర్సంపేట మున్సిపాలిటీలో ఏఈ విధులు నిర్వహిస్తూ , డిఈ గా పదోన్నతి పొందిన రాజేష్ కి ఏఐసిటియు అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ,ఏ ఐ సి టి యు జిల్లా అధ్యక్షులు ఎండి మా షూక్ మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే డి ఈ గా పదోన్నతి పొందడం చాలా సంతోషం అన్నారు .నర్సంపేట మున్సిపాలిటీలో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రజల మన్నన పొందారని అన్నారు .పదవిని ఒక బాధ్యతగా గుర్తించి ఆ పదవికి న్యాయం చేసినప్పుడే విలువ దక్కుతుందన్నారు వారు చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయి అన్నారు భవిష్యత్తులో వారు మరెన్నో పదోన్నతులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గోనెల శ్రీనివాస్ ,చందు ,అనిల్ మహేంద్ర , గాజుల శ్రీను , పవన్ ,శ్రీధర్ తేజ పాల్గొన్నారు

## ఇందిర పార్క్ వద్ద సర్పంచ్ ల మహా ధర్నాను జయప్రదం చెయ్యాలి

రాష్ట్ర సర్పంచుల సంఘం జాక్ నాయకులు మోడెం విద్యాసాగర్

మన ప్రగతి న్యూస్ /దుగ్గొండి



తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచుల బాధలు వర్ణనాతీతమని సర్పంచుల సంఘం రాష్ట్ర జాక్ నాయకులు మోడెం విద్యాసాగర్ అన్నారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడం హేయమైన చర్య అని అన్నారు.పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాదిన్నర కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని రాష్ట్రవ్యాప్తంగా ఆయాగ్రామలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన 1200 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సర్పంచుల కుంటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా అని ఆవేదన వ్యక్తం చేశారు..వందల కోట్ల రూపాయల బకాయిలు ఉంటే 153 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకోవడం ఏమిటని ప్రశ్నించారు. సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, పెండింగ్ బిల్లులు విడుదల చేసేంతవరకు సర్పంచుల పోరాటం ఆగదని ఆయన తెలిపారు.

## మహిళ అదృశ్యం

మన ప్రగతి న్యూస్ /ఆత్మకూరు :



మహిళ అదృశ్యమైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి, మండల కేంద్రానికి చెందిన కొత్తగట్టు వజ్ర వయసు 59 సంవత్సరాలు మంగళవారం భర్త సదయ్య పొలం వద్దకు వెళ్లగా బంధువుల ఇంటి వద్దకు వెళ్లి అక్కడి నుండి వెళ్లిపోయింది, భర్త బంధువులు కలిసి బంధువులు, తెలిసిన వాళ్ళ ఇండ్లలో వెతకగా ఆచూకీ దొరకకపోవడంతో సదయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు, బయటకు వెళ్లేటప్పుడు గులాబీ రంగు జాకెట్, పాలపిట్ట రంగు చీర ధరించి ఉంది చామన చాయ రంగులో 5.2 ఎత్తు ఉంటుందని తెలిపారు ఎస్ఐ తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసినవారు. ఎస్ఐ తిరుపతి ఫోన్ నెంబర్ 87126 85252 తెలియజేయాలి ఎస్ఐ తిరుపతి కోరారు

## అక్రమంగా నిల్వ చేసిన ఇసుక సీజ్

**అక్రమాలకు పాల్పడితే ఇక నుంచి చర్యలే..**



మన ప్రగతి న్యూస్/ములకలపల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పరిధిలో వికె రామవరం, ఒడ్డు రామవరం, సంజీవవపల్లి, హెలిప్యాడ్ సరిహద్దు ప్రాంతంలో అక్రమంగా నిలువ ఉంచిన ఇసుకను ములకలపల్లి తాసిల్దార్ కు విశ్వాసనీయమైన సమాచారం రావడంతో రెవిన్యూ ఇన్స్పెక్టర్ భద్రు నాయక్ సంఘటన స్థలానికి హుటాహుటిన సిబ్బందితో చేరుకొని ఎలిప్యాడ్ పరిసర ప్రాంతాల్లో అక్రమంగా నిలువ ఉంచిన ఇసుకను సైతం భారీ వాహనాలతో మండల కార్యాలయానికి తరలించారు, ఈ సందర్భంగా మండల మెజిస్ట్రేట్ గన్యా నాయక్ మాట్లాడుతూ ఎవరైనా అక్రమార్కులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని, అక్రమంగా ఇసుకను నిల్వ చేయటం చట్ట విరుద్ధమని, అలాంటి కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మండల గిర్ధవర్ బాదావత్ బద్రు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## కేసుపల్లిలో జెర్రిపోతుల శాంతమ్మ జ్ఞాపకార్థ కూడిక

మన ప్రగతి న్యూస్/ఏన్కూర్:



కేసుపల్లి గ్రామ నివాసులైన జెర్రిపోతుల సుందర్రావు, శ్రీనివాసరావు తల్లిగారైన జెర్రిపోతుల శాంతమ్మ గత నెల జూన్ 29న మరణించారు. గురువారం కేసుపల్లి గ్రామంలో ఆమె జ్ఞాపకార్థం కూడిక జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు మరియు కేసుపల్లి గ్రామస్తులు పాల్గొని, జెర్రిపోతుల రాములు కుటుంబ సభ్యులను పరామర్శించారు. శాంతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రార్థించారు

## జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

- పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

మన ప్రగతి /న్యూస్ నల్గొండ జిల్లా స్టాపర్





జిల్లాలో చింతపల్లి దేవరకొండ పోలీసు స్టేషన్ లో పనిచేస్తున్న రాజారాం నాయక్,రవి నాయక్ లకు కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ పట్టీలు అందజేసి శుభాకాంక్షలు ఎస్పీ మాట్లాడుతూ పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో,బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. పోలీసు స్టేషనుకు వచ్చే పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడుతూ సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తూ తమకు అప్పగించిన విధులను క్రమ శిక్షణతో బాధ్యతతో పని చేయాలని అన్నారు.అప్పుడే పోలీస్ శాఖకు వస్తుందన అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సంఘం అధ్యక్షుడు జయ రాజు తదితరున్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యం**



మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి:

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. గురువారం మండలంలోని మల్లంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. నిరుపేదల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సొంత ఇల్లు అనేది ప్రతి పేద వ్యక్తి కల అని, అలాంటి వారి కలలను నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేసింది అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పేరుతో దళితులను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఫ్రీ ఆర్టిసి ప్రయాణం, ఉచిత గ్యాస్ పథకం వంటి స్కీములతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆపే దమ్ము ఎవరికీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బైకానీ ఐలేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతం వెంకన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అక్కిరెడ్డి శ్రీనివాస్, సంపతి మల్లన్న, తాళ్లపల్లి కుర్ర వెంకన్న, దయ్యాల నరసయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగారపు సాయిలు, తాళ్లపల్లి దేవన్న, గంగారపు సోమయ్య, ఎర్రోళ్ల యాకయ్య, తాళ్లపల్లి పెద్ద యేసు,, వంగాల సుధాకర్, తాళ్ల పెల్లి సంపత్, తాళ్లపల్లి మధు, వంగాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్స్ కి అవకాశం కల్పించాలి

**బి ఆర్ టి యు అంగన్వాడీ టీచర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లభారతి**



మన ప్రగతి న్యూస్ /నర్సంపేట

రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న 210 పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలలో టీచర్స్ గా పనిచేయడానికి అంగన్వాడీ టీచర్స్ కే అవకాశం కల్పించాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ( బి ఆర్ టి యు ) రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి మరియు ప్రతినిధి బృందం మహిళా అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనిత రామచంద్రన్ ని కోరారు.ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న 210 పూర్వ ప్రాథమిక కేంద్రాల్లో వాలంటీర్లను నియమించాలని చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని, గత 50 సంవత్సరాలుగా ఐసిడిఎస్ స్కీమ్ 6 సేవలతో నడుస్తుందని అందులో భాగమైన పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాల నిర్వహణ బాధ్యత కూడా అంగన్వాడీ టీచర్స్ కి ఇవ్వాలని కోరారు. గత సంవత్సరం ఏప్రిల్ నెలలో మరియు ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కు ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం టీచర్ కి రెండు లక్షలు ఆయాకు లక్ష రూపాయలు వెంటనే చెల్లించాలని, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, ఖాళీ అయిన పోస్టులలో వెంటనే నియామకాలు చేపట్టాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో రెండు యాప్ లలో సర్వీస్ చేయాల్సి వస్తుందని, గతంలో ఇచ్చిన 2%ు% ఫోన్లన్నీ పనిచేయడం లేదని, వెంటనే కొత్త ఫోన్లు ఇవ్వాలని కోరారు. ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, జూన్ నెల వేతనం ఇప్పటివరకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వీటితోపాటు పెండింగ్లో ఉన్న కూరగాయలు గ్యాస్ బిల్లులు, ఇంటి అద్దెలు, ఈవెంట్స్ డబ్బులు వెంటనే చెల్లించాలని కోరారు. ప్రిన్సిపాల్ సెక్రటరీ అనితా రామచంద్రన్ కి, ఐసిడిఎస్ జెడిఅకేశ్వర రావు కి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అధికారులను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాతార, కోశాధికారి వేదవతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణ, సహాయ కార్యదర్శి విమల, రాష్ట్ర నాయకులు రజిత, ఎల్లమ్మ, రాధ, శిరీష, పుష్ప ఉన్నారు.

## దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

మన ప్రగతి న్యూస్ /నల్లబెల్లి



మండలంలోని తిరుమల వైన్స్ లో దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై గోవర్ధన్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం నల్లబెల్లి మండల కేంద్రంలో ఈ నెల 14వ తేదీన సోమవారం రోజున అర్ధరాత్రి మండల కేంద్రంలోని తిరుమల వైన్ షాప్ లో చోరీ జరిగినట్లు షాప్ యజమాని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇద్దరు కలిసి తిరుమల వైన్స్ వెంటిలేటర్ ను పగలగొట్టి ప్రశాంత్ లోపటికి వెళ్లి క్యాష్ కౌంటర్లో ఉన్న డబ్బులు దొంగిలించి కాపాలుగా సాయికుమార్ ను ఉంచాడు. గురువారం శనిగరం క్రాస్ రోడ్డు వద్ద వెహికల్ తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి ఇద్దరు వ్యక్తులు ప్రశాంత్ సాయికుమార్లు పారిపోతుండగా పట్టుకుని విచారించగా బ్రాందీ షాపులో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. వారి వద్ద నుండి 19800 రికవరీ చేసి వారిని జ్యూడిషియల్ కస్టడీకి తరలించినట్లు తెలిపారు.